ఆదివారం
ప్రజాశక్తి
జులై 20, 2003

పిల్లల్ని పీడిస్తున్న వింతవ్యాధులు

హ్యాపీ బర్త్‌డే

(20-7-2003 నుండి 26-7-2003 వరకు)

వి.నవీన్
1సం॥, 20.7.2002
మాధవి-రాముడు
గౌళిస్ట్రీట్- కర్నూలు

సుష్మీత్
3సం॥, 20.7.2000
రత్నకుమారి-అశోక్‌కుమార్
తెలుగు రావుపాలెం-కృష్ణా

వి.ఎస్. వరప్రకాష్
9సం॥, 20.7.1994
యశోదరాజ్- నాగరాజ్
మంగళగిరి-గుంటూరు

జె. మౌనిక (చిన్నా)
3సం॥, 22.7.2000
కృష్ణవేణి- శ్రీనివాస్
ధర్మన్నగూడా- రంగారెడ్డి

ఏ.మాధురి (స్వీటి)
2సం॥, 22.07.2001
స్వరూప- వెంకన్న
ముషీరాబాద్- హైదరాబాద్

కె. నవీన్ కుమార్
9సం॥, 22.7.1994
మాధవి- భిక్షపతిగౌడ్
కల్వకుర్తి- మ॥ నగర్

బి. సాయికుమార్
జులై-22
జ్యోతి- యాదగిరి
చౌటుప్పల్- నల్లగొండ

మణికంఠ
3సం॥, జులై-2000
వెంకటరమణ-ఆదినారాయణ
పారసాం- విజయనగరం

మౌనిక (అఖిల)
1సం॥, 23.7.2002
పద్మావతి- శంకర్
చేనేత కాలనీ- అనంతపురం

ఎన్. జ్యోత్న్స (చిన్నులు)
1సం॥, 24.7.2002
ఆశాలత- వెంకటేశ్వరరెడ్డి
బెస్తవారిపేట- ప్రకాశం

టి. లలిత
3సం॥, 24.7.2000
శ్రీదేవి- రవిచంద్రబాబు
తారాపురం- విజయనగరం

పి. సుష్మ
1సం॥, జులై- 2002
స్రవంతి-సైదయ్య (నగేష్)
వైరా- ఖమ్మం

కుశులదేవ్ కుమార్
జులై
భాగ్యలక్ష్మి- ప్రభాకర్
అంబాజీపేట- తూ॥ గో

ఎ. సుమ
7సం॥, జులై-1996
శ్రీలక్ష్మి- సత్యనారాయణ
ఉక్కునగరం- విశాఖ

మనలో మాట

అదే పదివేలు

గుడిని అశుద్ధం చేయకపోతే చాలు - గుగ్గిలం వేసినంత పుణ్యం.

దరఖాస్తులు తీసుకొని కొత్తకార్డులు ఇవ్వకుంటే మానె - ఉన్న కార్డు లాక్కెళ్లకుంటే చాలు.

కిండర్‌గార్టెన్ కుర్రాడికి ర్యాంకు రాకపోతే పోయింది. స్కూలుకు పిలిచి తల్లిదండ్రులను బోనెక్కించకపోతే చాలు. అదే పదివేలు.

టీవీలో చెత్త సినిమా వేస్తే పోయేదేమీ లేదు. చానల్ మార్చుకోవచ్చు. మంచి సినిమా వేసి డైలాగ్‌కో నాలుగు అడ్వర్టయిజ్‌మెంట్లతో బాదకుండా ఉంటే చాలు.

స్కూటర్ పోయిందని పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన అభాగ్యుడికి దొంగను పట్టుకొని స్కూటర్ ఇప్పించకున్నా పర్లేదు - ఠాణా కొచ్చిన పాపానికి అతనిపైనే కేసు బనాయించకుంటే చాలు.

ఆస్పత్రికి వచ్చిన రోగిని బతికించలేకపోయినా పర్లేదు. రెండో మూడో లక్షలు కట్టి శవాన్ని తీసుకెళ్లమని బిల్లు చేతిలో పెట్టకుంటే చాలు.

కట్నం సొమ్ముతో ఆలికి అన్నంపెట్టి ఊరికి ఉపకారం చేసినట్లు ఫోజిచ్చే మహానుభావులు తయారయ్యారు మరి.

మన సినిమాలు, సినిమా హాళ్లు అలానే తయారయ్యాయి. సినిమా హాళ్లు గేట్లు వేసి మరీ జేబులు ఖాళీ చేస్తాయి. సదాశయాలు, సత్సందేశాలు లేకపోయినా పర్లేదు. కాని సినిమాలు బుర్రలు ఖాళీ చేస్తున్నాయి.

డబ్బులు రాలుతాయనుకొంటే చాలు నిర్మాతలు, దర్శకులు ఎంతకైనా తెగిస్తారు. పదహారేళ్ల పిల్లల లవ్‌స్టోరీకి సొమ్ములు కురిస్తే మరో నిర్మాత పదేళ్ల పసిగుడ్డుల ప్రేమకథతో సిద్ధం. లెక్చరర్లను విద్యార్థులు అపహాస్యం చేసే సీను ఒకటి పండిందంటే అలాంటి వంద స్క్రిప్టులతో రచయితలు రెడీ. ఆ సీన్లలో మూతిమీద కొట్టించుకోవడానికయినా, మరెక్కడో తన్నించుకోవడానికయినా మాజీ లెక్చరర్లు సిద్ధం. ఏం చెప్పగలం. పీత బాధలు పీతవి. ఈ తరహా సీన్ల దుష్ప్రభావం క్లాసురూముల్లో ఎలా ఉంటుందో ఎవడికి కావాలి. స్త్రీల పరిస్థితి అంతకంటే దారుణం. 'ఆమె', 'ఈవిడ', కనుమరుగవుతున్నాయి. 'అది', 'ఇది' అని అలవోకగా అనేసేవాడే మొనగాడైన హీరోగా చెలామణి అవుతున్నాడు. కన్నతండ్రిని పట్టుకొని 'వీడు మానాన్న వీడి మీద చేయివేశారా' అని హీరో ఉగ్రుడవటం, ఆ మాటలు విని తండ్రి ఆనందబాష్పాలు రాల్చడం, ప్రేక్షకులు చప్పట్లు కొట్టడం, సినిమాలేకాదు, ప్రేక్షకులూ ఎదిగిపోయినట్లున్నారు.

హిందీలో 'హమ్ ఆప్‌కే హై కౌన్' ఏమి సక్సెస్ అయిందోగానీ, తెలుగులో ఆ తరహా చిత్రాలదే పరంపర. ఘనంగా పెళ్లిళ్లు, రోజుల తరబడి వేడుకలు, భారీ నజరానాలు. అంతకంటే భారీ కట్నాలు, పెళ్లిని తలదన్నే శోభనాల హడావిడి, అంతరించిపోతున్న బంతులాటకు, బిందెల్లో ఉంగరాల దేవులాటకు ఊపిరి పోసే యత్నం. ప్రేమ పెళ్లిళ్లకూ అదేతంతు. ఇవి చూసి సగటు జీవులకు కూడా తమ పెళ్లిళ్లు అలా జరగాలనే ఉబలాటం. కడుపుకట్టుకొని కూడేసుకొన్నదంతా రెండురోజుల్లో హరీ. రిజిస్ట్రేషన్ పెళ్లిళ్లను సినిమాల వాళ్లు నిషేధించినట్లుంది. దండల పెళ్లిళ్లు కూడా జరుగుతాయన్న సంగతి వారెప్పుడో మర్చిపోయినట్లుంది. శంకరాభరణం తర్వాత ఉన్నట్టుండి సంగీతం నేర్చుకొనే వారి సంఖ్య పెరిగింది. అర్థంలేని ఆచారాలను, ఆడంబరాలను పక్కకుపెట్టే పెళ్లిళ్లు తెలుగు తెరకు ఎక్కితే అదే పదివేలు.

ఈ సంచికలో . . .

కార్టూన్ కదంబం ... 2
కవర్‌స్టోరీ ... 3
ఆరోగ్యం ... 6
జీవనశైలి ... 8
గేయలహరి ... 9
బాలల కథ ... 11
బాలనేస్తాలు ... 12
కచేరి ... 14
ఇంతిసంగతులు ... 15
క్రీడారంగం ... 17
రియల్‌స్టోరీ ... 22

వగైరా ....

ఇంకా...

ఇచ్చి పుచ్చుకునే ధోరణి అలవాటు చేయాలి బాలవికాసం . 10



సజీవ శిల్పాలకు సాక్షి లేపాక్షి
టూరిస్ట్ గైడ్ ... 16

మార్పు
కథ ... 18, 19

భావరూప చిత్రకారుడు నవీన్
కళాసాహితి ... 21

కార్టూన్ కదంబం


ఆ..పారిశుధ్యమేదో..
ఇక్కడనుండే...
మొదలు పెడితే పోలా
ఫైళ్లు
దరఖాస్తులు
విన్నపాలు
ఇక పారిశుధ్యం
పై దృష్టి
పెట్టాలి-బాబు


గొప్ప పౌరాణిక కాషాయ
నాటకం
శ్రీ అయోధ్య రాయబారం
ప్రవేశం
ఒకటవ కృష్ణునిగా..
జయేంద్ర సరస్వతి.
రెండవ కృష్ణునిగా...
నూతన నటుడు
ప్రయోగశంకరాచార్య
మూడవ...

ప్రభుత్వం
పిల్లల
మరణాల పట్ల
ఆరోగ్యశాఖపై
సీఎం
కస్సుబుస్సు


సి.ఎం
కోటి వరాల్లో..
ఇవి కొన్ని
శాంపిల్స్....
మాత్రమే!!
* నకిలీ విత్తనాలు
* విష జ్వరాలు..
* మెదడువాపు..
* రైతులపై లాఠీచార్జి
* నీటి వివాదాలు
* ఎన్‌కౌంటర్లు..
* విఆర్ఎస్....

రాష్ట్రంలో విషజ్వరాలు విజృంభిస్తూనే వున్నాయి. పసిపిల్లలు పిట్టల్లా రాలిపోతూనే వున్నారు. వింతరోగం, అతిసార, మెదడువాపు వ్యాధి రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ లెక్కల ప్రకారం వింతవ్యాధికి గురై మరణించిన పిల్లల సంఖ్య వందకు దాటి పోయింది. 'వింతవ్యాధి' ఎందుకు సోకుతుందో ఇప్పటికీ ప్రభుత్వం కనుక్కోలేకపోవడం 'మరో వింతగా' చెప్పుకోవచ్చు.

విషజ్వరాల నివారణకు సోమవారం నుంచి ఐదురోజుల పాటు నిర్వహించే కార్యాచరణ ప్రణాళిక అమలు చేసేందుకు ప్రభుత్వం సమాయత్తమయింది. ఈ ప్రణాళిక అమలు చేసేందుకు ఒక్కో జిల్లాకు 25 లక్షల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది. విషజ్వరాలకు కారణమవుతున్న పందుల పెంపకాన్ని బేషరతుగా నిషేధించారు. దోమలను అరికట్టే చర్యలు బేషరతుగా యుద్ధ ప్రాతిపదిక చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. దోమల నివారణకు ప్రత్యేకమైన యంత్రాలను కూడా తెప్పించారు. అయినప్పటికీ ఈ విషజ్వరాలకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తూనే ఉంది. ఇదే సమయంలో ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో కొంత శ్రద్ధ వహించవలసి ఉంది.

డా॥ జి.సురేంద్ర
తల్లీపిల్లల హాస్పిటల్, విజయవాడ

పిల్లల్ని పీడిస్తున్న వింతవ్యాధులు

వర్షాకాలం అనగానే ప్రతి ఒక్కరికీ రక్కున జబ్బులు వస్తాయనే విషయం గుర్తుకువస్తుంది. రుతువులు మారినపుడల్లా ఏవో కొన్ని వ్యాధులు వస్తూనే ఉంటాయి. గతంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం వ్యాధుల తీవ్రత ప్రబలంగా ఉందని చెప్పకతప్పదు. సహజంగా ఎప్పుడూ వచ్చే మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు, విరేచనాలతో పాటు వింత జబ్బులు ప్రబలుతున్నాయి. వీటి నివారణకు మందులు ఉన్నప్పటికీ సకాలంలో వైద్యం అందుబాటులో లేకపోవడంతో అనేక మంది మృత్యువాతపడుతున్నారు. ఎక్కువగా చిన్న పిల్లలకే ఇలాంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. వాతావరణం కలుషితం కావడం, సరైన ఆరోగ్య సూత్రాలు పాటించకపోవడం, వ్యాధులు ముదిరేంత వరకూ వైద్యులను సంప్రదించకపోవడం తదితర కారణాల వల్ల చిన్న చిన్న వ్యాధులు కూడా ప్రాణాంతకంగా మారాయి. రాష్ట్రంలో నేడు అంతుచిక్కని వాటిగా ప్రచారం అవుతున్న వ్యాధులన్నింటికీ నివారణ మార్గాలున్నాయి. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ సమీపంలో ఉన్న వైద్యులను వెంటనే సంప్రదించాల్సిన అవసరం ఉంది. కొంతమందికి వ్యాధి సోకినట్లు తెలియదు. అలాంటి వ్యాధులను గుర్తించటం, వాటి నివారణకు చేపట్టే చర్యల గురించి కొన్ని విషయాలు తెలుసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

వర్షాలు ప్రారంభమైన తరుణంలో వాతావరణం, పరిసరాలు కలుషితమవడం వల్ల రకరకాల వ్యాధులు ప్రబలుతుంటాయి. మురుగు కాల్వలు పొంగిపొర్లడం, మంచినీరు కలుషితమవటం, గుంతల్లో నీరు నిల్వ ఉండటం వ్యాధులు ప్రబలేందుకు కారణాలుగా చెప్పవచ్చు. ఈ సీజన్‌లో టైఫాయిడ్, కామెర్లు, మలేరియా, కలరా, వైరల్ వ్యాధులు ఎక్కువగా కనబడుతుంటాయి.

నిజానికి జ్వరం అనేది లక్షణం మాత్రమే. ఇది జబ్బు కాదు. అందువల్ల జ్వరం వచ్చిన వెంటనే లక్షణాలను తెలుసుకుని వెంటనే చికిత్స చేయించుకోవాలి.

టైఫాయిడ్

సాల్మొనెల్లాటైఫీ అనే బ్యాక్టీరియా దీనికి కారణం. ఈ బ్యాక్టీరియా కలుషిత ఆహారం, నీటి ద్వారా శరీరాల్లోకి చేరుతుంది. ఒకరి మలం ద్వారా బయటకు వచ్చిన ఈ క్రిమి కలుషిత ఆహారం, ఈగల ద్వారా ఇతరులకు వ్యాపిస్తుంది. ఈ వ్యాధి ప్రబలిన వ్యక్తులకు జ్వరంగా ఉండి, బాగా అస్వస్థతగా కనిపిస్తారు. పిల్లల్లో విరేచనాలు, కాలేయం, ప్లీహం కొద్దిగా పెరుగుతాయి. నొప్పి ఉండే అవకావం కూడా ఉంటుంది. జ్వరం రాగానే ఆసుపత్రికి రావటం లేదా డాక్టరును సంప్రదించడం మంచిది. మొదటి వారంలో రక్త పరీక్ష, రెండో వారంలో వైడాల్ పరీక్ష చేయ్యాల్సి ఉంటుంది. జ్వరం లక్షణాలు ఉండి వైడాల్ పరీక్షలో పాజిటివ్‌గా వస్తే టైఫాయిడ్‌గా నిర్ధారిస్తారు. ఈ వ్యాధి రాకుండా చూసుకోవాలంటే ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా జాగ్రత్తపడాలి. భోజనం చేసేముందు చేతులు శుభ్రంగా కదుక్కోడటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం ముఖ్యం. మలవిసర్జన తర్వాత చేతిని సబ్బుతో కడుక్కోవాలి. ఇంట్లో ఆహార పదార్థాల మీద ఈగలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇల్లంతా శుభ్రంగా ఉంచుకుని, వండిన ఆహార పదార్థాల మీద, తాగునీటి బిందెలపై మూతలు పెట్టుకోవాలి.

హెపటైటిస్

హెపటైటిస్‌లో చాలా రకాలు ఉన్నాయి. అయితే ఇందులో హెపటైటిస్ – 'ఎ', 'ఇ'లు మలం ద్వారా, కలుషిత ఆహారం ద్వారా, నీటి ద్వారా ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తాయి. హెపటైటిస్ వచ్చినపుడు తొలుత జ్వరం ప్రారంభమవుతుంది. దీనిలో ముఖ్యంగా కనిపించే లక్షణం ఏమిటంటే ఆహార పదార్థాలు కనిపించగానే తినాలనిపించకపోవడం, నూనె పదార్థాల పట్ల విముఖత ఏర్పడుతుంది. వాంతులతో పాటు మూడు రోజుల పాటు .జ్వరం తీవ్రంగా ఉంటుంది. అనంతరం మూత్రం పచ్చగా రావటం, కళ్లు కూడా పచ్చబడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ దశనే పచ్చకామెర్లు (జాండీస్) అంటారు. వ్యాధి తీవ్రమైతే ఒళ్లంతా కూడా పచ్చగా మారుతుంది. దురద ఉండటం, మలం తెల్లగా ఉండటం, జబ్బు మరీ తీవ్రంగా మారితే నోట్లో నుంచి, ముక్కుల్లో నుంచి రక్తస్రావం అవుతుంది. పరిస్థితి మరీ ముదిరినపుడు ఈ విష ప్రభావాలన్నీ మెదడుపై ప్రభావం చూపించి రోగిని మరింతగా కృంగదీస్తుంది. తక్కువస్థాయిలో వచ్చే జాండీస్ వాటంతట అవే తగ్గుతాయి. ఒకవేళ ఎక్కువగా ఉంటే మాంసాహారం తీసుకోకూడదు, మద్యం ముట్టుకోకూడదు. అంతేగాకుండా కొన్ని రకాల మందులను కూడా వాడకూడదు. జాండీస్ అనే అనుమానం వస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

మలేరియా

మలేరియా దోమల ద్వారా వచ్చే వ్యాధి. ఇది వచ్చినపుడు ముందు జ్వరం వస్తుంది. చలి బాగా ఉండవచ్చు. జ్వరం ప్రతి రోజూ సాయంత్రం పూట లేదా రోజు మార్చి రోజు వస్తూ వుంటుంది. ప్రస్తుతం దోమలు ఎక్కువగా ఉన్నందున జ్వరం వస్తే తొలుత మలేరియాగానే గుర్తించటం మంచిది. మలేరియాకు మూడు రోజుల పాటు చికిత్స చేయించుకుంటే చక్కగా తగ్గిపోతుంది. అయితే రక్త పరీక్ష తర్వాతే మందులు వాడాల్సి ఉంటుంది.



ఇటీవల వస్తున్న కేసులు భిన్నంగా ఉంటున్నాయి

గత నెల మధ్య భాగం నుంచి పిల్లల వ్యాధులకు సంబంధించి కొంత భిన్నమైన కేసులు వస్తున్నాయి. ఇవి ఎక్కువగా పిల్లల్లో మరీ ముఖ్యంగా నాలుగు నుంచి 11 ఏళ్ల పిల్లల్లో కనబడుతున్నాయి. పిల్లకు తీవ్రస్థాయిలో జ్వరం వస్తుంది. 102 నుంచి 104 డిగ్రీల ఫారన్‌హీట్ వరకూ జ్వరం ఉంటోంది. స్పృహ తప్పటం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. ఒకవేళ ఆ సమయంలో సరైన వైద్యం అందకపోతే వీరు ఉన్నట్టుండి వాంతులు చేసుకుని ఒళ్ళు చల్లబడిపోవటం, షాక్‌కు గురై ప్రాణాపాయంలోకి వెళ్లిపోవటం జరుగుతోంది. వీరిలో కొంతమందికి వాంతులలో రక్తం పడటం, మలద్వారం గుండా రక్తం రావటం, చర్మం మీద ఎర్రటి మచ్చల వంటివి కనబడుతున్నాయి. దోమలు కుట్టినపుడు వచ్చే దద్దుర్ల వంటివి కూడా కనబుడుతున్నాయి. ఆసుపత్రికి వచ్చేసరికి ఇలాంటివారి పరిస్థితి ఎలాంటి వైద్యం చేసినా వాళ్లు కోలుకోవడం కష్టతరంగా ఉంటోంది. లక్షణాలను బట్టి చూస్తే ఇది వైరస్‌కు సంబంధించిన వ్యాధి అని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఇటువంటి వ్యాధులకు కారణమయ్యే వైరస్‌లలో జపనీస్ బి ఎన్‌కెఫలైటిస్ ముఖ్యమైంది. అంతేగాకుండా డెంగూలాంటి జ్వరాలు కూడా ఉన్నాయి.

కలరా

కలరా వ్యాధి అంటు వ్యాధి. దీనికి 'విబ్రియో కలరా' అనే బ్యాక్టీరియా కారణమవుతుంది. ఈ బ్యాక్టీరియా బాధితుల మలంలో ఉండి... దీని ద్వారా కలుషితమైన నీరు, ఆహారాల ద్వారా ఇతరులలోకి ప్రవేశిస్తుంది. ఈగలు, దోమలు, బొద్దింకలు కూడా ఒక చోట వాలి, మరోచోట, ముఖ్యంగా ఆహార పదార్థాలపై వాలడం ద్వారా కలరా కారక బ్యాక్టీరియాను వ్యాప్తి చేస్తాయి. కలరా కారక బ్యాక్టీరియాతో కూడిన మలం, మంచినీటిని సరఫరా చేసే పైపులకు లీకేజీ ఉంటే ఆ లీకేజీ ద్వారా మంచినీటిలో ప్రవేశించి ఒక్కసారిగా చాలామందికి వ్యాప్తి చెందే ప్రమాదంఉంది. ఇంతకుముందే చెప్పినట్టుగా ఇలాంటి ప్రమాదం ఇప్పటికే ఆరుసార్లు మనదేశంలో జరిగింది.

కలరా లక్షణాలు ఏమిటి ?

కలరా సోకిన వారిలో మొదట నీళ్ళ విరోచనాలు మొదలవుతాయి. విరోచనంలో అత్యధిక శాతం నీరు ఉంటుంది. విరోచనం బియ్యం కడిగిన రంగులో ఉంటుంది. అందువల్లనే దీనిని 'రైస్ వాటర్ స్టూల్స్'గా పేర్కొంటారు. తర్వాత వాంతులు మొదలవుతాయి. ఫలితంగా శరీరం అధికంగా నీటిని, లవణాలను కోల్పోతుంది. దేహం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. ఫలితంగా రక్తపోటు తగ్గిపోతుంది. శరీర అవయవాలకు రక్తసరఫరా లోపం ఏర్పడి విధులలో అసాధారణతలు ఏర్పడతాయి. శరీరం కోల్పోతున్న నీటిని తిరిగి ఇవ్వకపోతే మరణం సంభవిస్తుంది. జీర్ణాశయంలోకి ప్రవేశించిన కలరా కారక బ్యాక్టీరియా చిన్న ప్రేవులోని కుడ్యాల లోపలికి వెళ్ళి అక్కడ ఎంటరో టాక్సిన్‌ల విష పదార్థాలను ఉత్పత్తి చేస్తుంది. ఈ టాక్సిన్‌లు చిన్న ప్రేగు కణజాలంలో ఉండే ఎంజైమ్‌లను స్టిములేట్ చేసి కణాలలోని నీటి నియంత్రణలో అసాధారణతలకు గురి చేస్తుంది. ఫలితంగా నీళ్ళ విరోచనాలు, (వాటర్ డయోరియా) ప్రారంభమవుతాయి. కలరా క్రిములకు వ్యాధి కారక వ్యక్తులే రిజర్వాయర్స్‌గా వ్యవహరిస్తారు.

కలరాను ఎలా నిర్ధారిస్తారు?

రబ్బర్ కథటర్ ద్వారా మలాన్ని సేకరించి, దాన్ని ప్రత్యేకంగా రూపొందించిన వెంకట్రామన్ రామకృష్ణన్ మీడియం లేదా కారీ బ్లైయిర్ మీడియం లేదా





ఆటోక్లేవ్ చేసిన సముద్రపు నీటిలో ఉంచి పరీక్ష కేంద్రానికి (లేబొరేటరీకి) పంపాలి. స్టూల్ నమూనాను కల్చర్ చేయడం ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారు. స్టూల్‌ను గ్రామ్‌స్టెయిన్‌కు గురి చేసి మైక్రోస్కోప్‌లో కూడా వ్యాధి కారక క్రిముల ఉనికిని గుర్తించవచ్చు. దీనినే హంగింగ్ డ్రాప్ ప్రిపరేషన్ అంటారు.

కలరా – చికిత్స :

కలరాను తొలిదశలోనే గుర్తించి చికిత్స ప్రారంభిస్తే మరణాలను పూర్తిగా నిరోధించవచ్చు.

విరోచనాలు, వాంతుల ద్వారా కోల్పోతున్న నీటిని వెంటనే శరీరానికి అందించాల్సి ఉంటుంది. విరోచనాలు అవుతున్నప్పుడు వైద్యుని దగ్గరకు తీసుకువెళ్లే లోపలే ఓ.ఆర్.ఎస్.ను తాగించడం ప్రారంభించాలి. ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో లేనప్పుడు పరిశుభ్రమైన నీటిలో ఉప్పు, పంచదార కలిపి తాగించాలి. వైద్యుని చేరాక సిలైన్ ప్రారంభిస్తారు. సిలైన్ కూడా చాలా ఎక్కువ బాటిల్స్ ఇవ్వాల్సి ఉంటుంది.

వాంతులు, విరోచనాల ద్వారా శరీరం, ఎంత నీటిని కోల్పోతుందో, అంతనీటిని వెంటనే శరీరానికి అందించాల్సి ఉంటుంది. వీటితో పాటు యాంటి బయాటిక్స్ కూడా ఇస్తారు.

కలరా – ముందు జాగ్రత్తలు

కలరా వర్షాకాలంలో ఎక్కువగా ప్రబలుతుంది. ముఖ్యంగా తాగునీటి విషయంలో శ్రద్ధ వహించాలి. పరిసరాల పరిశుభ్రతను పాటించాలి.

ఈగలు, దోమలు, బొద్దింకల వ్యాప్తిని అరికట్టాలి. ఆహార పదార్థాల పాత్రలపై మూతలు పెట్టి ఉంచాలి. వేడి వేడి ఆహార పదార్థాలను భుజించడం మంచిది. కాచి వడపోసిన నీటిని తాగడం శ్రేయస్కరం. ఎక్కడైనా కలరా సోకినా... కలరా ఏమోనని అనుమానం వచ్చినా వెంటనే స్థానిక ఆరోగ్య కార్యకర్తలకు, వైద్యాధికారులకు సమాచారం అందించాలి. తద్వారా వ్యాప్తిని అరికట్టే చర్యలను తొలిదశలోనే చేపట్టే అవకాశం ఏర్పడుతుంది.

వైరల్ ఫీవర్

వైరల్ ఫీవర్ అనేవి సీజనల్‌గా వచ్చేవి. వర్షాలు ప్రారంభమయ్యాయి. కాబట్టి ప్రతి ఇంట్లో జలుబు, దగ్గుతో బాధపడేవాళ్లు ఎక్కువగా కనిపిస్తుంటారు. ఎల్లో ఫీవర్, డెంగ్యూ జ్వరాలు, మెదడువాపు (జపనీస్ ఎన్‌కెఫలైటిస్) వంటి వ్యాధులన్నీ వైరల్ జ్వరాలే. ఈ సీజన్‌లో ఎక్కువగా కనిపించేది ఎగువశ్వాస వ్యవస్థకు సంబంధించిన వైరల్ జ్వరాలు. వైరల్ జ్వరాలు సోకినపుడు జలుబు, ఒళ్లంతా నొప్పులు, కొద్దిపాటి దగ్గు ఉంటాయి. బాగా చలి, మూత్రనాళంలో మంట ఉంటుంది. ఏ పరీక్ష చేసినా పాజిటివ్ ఉండదు. వీటికి పెద్ద పెద్ద యాంటీబయాటిక్ మాత్రలు కూడా అవసరం లేదు. విశ్రాంతి తీసుకుంటూ దగ్గు, జలుబుకు సంబంధించిన మాత్రలు వేసుకుంటే ఉపశమనం కలుగుతుంది.

అప్రమత్తంగా ఉండాలి

ఈ సీజన్‌లో పిల్లలపట్ల చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇటీవల వస్తున్న వ్యాధుల్లో జపనీస్ ఎన్‌కెఫలైటిస్, డెంగ్యూ వ్యాధులు ప్రధానంగా పసిపిల్లల ప్రాణాలు తీస్తున్నాయి. వీటిలో వెస్ట్‌నైల్ వైరస్, ఎన్‌కెఫలైటిస్, జపనీస్ ఎన్‌కెఫలైటిస్ వల్ల వచ్చే మెదడు వాపు వ్యాధి అయితే, దానినుంచి కోలుకున్న తర్వాత కాళ్లు పడిపోవటం, చేతులు పడిపోవటం, మానసిక లోపాలు వంటివి కనపడుతుంటాయి. కాని ప్రస్తుత కేసుల్లో పిల్లలు కోలుకున్న తర్వాత ఇటువంటి లక్షణాలేవీ కనిపించటంలేదు. వాళ్లు పూర్తిగా సర్వసాధారణంగానే ఉంటున్నారు. ఈ రెండు వ్యాధులు క్యూలెక్స్ దోమల ద్వారానే వ్యాప్తి చెందుతున్నాయి. క్యూలెక్స్ దోమ పక్షులను కుట్టి ఆ తర్వాత మనుషులను కుడితే దాని ద్వారా వెస్ట్‌నైల్ వైరస్ పక్షుల నుంచి మనుషులకు వస్తుంది. అదే జపనీస్ వ్యాధి పక్షుల నుంచి పందులకు, అనంతరం మనుషులకు వ్యాపిస్తుంది. ప్రస్తుతం ఉన్న కేసుల్లో వైరస్‌ను వేరు చేసి కల్చర్ పరీక్ష చేసి, ఈ వ్యాధి ఏ వైరస్ వల్ల వస్తోందన్నది కచ్చితంగా చెప్పేందుకు కొంత సమయం పడుతుంది. ఏది ఏమైనా తక్షణం పరిసర ప్రాంతాల్లో దోమలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకుగానూ దోమలు ఇంట్లో చేరకుండా దోమ తెరలు, కాయిల్ వంటివి వాడుకోవాలి. పిల్లల పట్ల మరీ శ్రద్ధ వహించాలి. ఇంటి పరిసరాల్లో ఎక్కడా దోమలు చేరే అవకాశం లేకుండా గుంతలు పూడ్చుకోవాలి. చెత్తాచెదారం తీసివేయాలి. చివరకు ఇంట్లో ఉండే ఎయిర్ కూలర్‌లో కూడా నీళ్లు నిల్వ లేకుండా చూసుకోవాలి. ఇంకా జ్వరం తగ్గేందుకు సాధారణ ప్యారాసిటమాల్ బిళ్లలు వాడవచ్చు. తర్వాత తడిగుడ్డతో ఒళ్లంతా తుడవాలి. వర్షాలు మొదలై కొత్తనీరు వచ్చే సమయంలో ప్రతిసారీ డయేరియా కేసులు కనబడుతూనే ఉంటాయి. నీరు. ఆహారం కలుషితంకావటం దీనికి ప్రధాన కారణం. కాబట్టి నీళ్లు ఫిల్టర్ చేసుకోవటం, కాచి చల్లార్చి తాగటం మంచిది.



పాటించాల్సిన జాగ్రత్తలు

అసలు సమస్య రాకుండా చూసుకోవటం ముఖ్యం. అందుకు వ్యక్తిగత పరిశుభ్రతే మూలం. దీంతో పాటు పరిసరాల పరిశుభ్రత గురించి పట్టించుకోవాలి. నిజానికి ఇలా వ్యాధులు ప్రబలుతున్నప్పుడే కాదు. ఎప్పుడూ పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటూనే ఉండాలి. బిడ్డకు జ్వరం వంటి లక్షణాలు కనబడితే ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా వెంటనే డాక్టరు వద్దకు తీసుకువెళ్లి చూపించాలి. ప్రస్తుతం కనబడుతున్న వ్యాధులన్నీ కూడా వైరస్‌ల కారణంగానే వస్తున్నాయి. పరిసరాల్లో ఎక్కడా కూడా నీరు నిలువకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. కేవలం ఈ సీజన్‌లోనేకాకుండా ఏడాది పొడవునా ఇలాంటి చర్యలు చేపట్టాల్సి ఉంది. వాతావరణపరంగా కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. మంచినీటి సరఫరాలో కలుషితం జరగకుండా చూసుకోవాలి. బయట మల విసర్జనను నిరోధించాలి. మరుగుదొడ్లను వాడాలి. ఇలాంటి చర్యలు చేపట్టడం వల్ల సాధ్యమైనంత వరకూ అంటు వ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చు. ◆

* డాక్టర్ శాస్త్రి ప్రయాగ

వీధి కుక్కలు.. పెంపుడు కుక్కలు నేర పరిశోధక కుక్కలు.. ఏవైనా రేబీస్ వ్యాధికి గురి కావడానికి, వ్యాప్తికి, వ్యాప్తి చేయడానికి అతీతమైనవి కావు. విశ్వాసం గల జంతువులుగా కుక్కలు గణతికెక్కాయి. అంతేకాక పట్టణాలలో, నగరాలలో కుక్కలు ప్రధాన పెంపుడు జంతువులయ్యాయి.

మన దేశంలో ప్రస్తుతం ఒక కోటీ తొంబై లక్షల కుక్కలున్నాయని గణాంత వివరాలు తెలుసుతున్నాయి. నేడు.. పెంపుడు కుక్కలను ఎత్తుకుని ముద్దాడటం, నోటిలో చేతులు పెట్టడం.. వంటివి తరచూ కనిపించే దృశ్యాలు. కుక్కల నోటి వెంట వెలువడే 'చొంగ' (లాలాజలం) ప్రమాదకరమైనది. ఇది ఆహార పదార్థాలపై పడినా, మన శరీరంలోని మ్యూకస్ మెంబ్రేన్ మీద పడినా, కుక్కలు గోళ్ళతో గీరినా, కరచినా నిర్లక్ష్యం చేయకూడదు. కుక్కలతో చెలగాటం.. కొన్ని సందర్భాలలో ప్రాణ సంకటం అన్న శాస్త్రీయ వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

రేబీస్... రేబీస్...

భారతదేశంలో ప్రతి సంవత్సరం కుక్కకాటు కారణంగా సంక్రమిస్తోన్న రేబీస్ వల్ల 30 - 40 వేల మంది మృత్యువాత పడుతున్నారని అధికారిక గణాంక వివరాలు తెలుపుతున్నాయి. ఏటా కుక్కకాటుకు గురైన 30 లక్షల మంది వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మృత్యువు నుండి తప్పించుకోగలుగుతున్నాయి. ప్రపంచంలో 87 దేశాలలో రేబీస్ సమస్య అధికంగా ఉంది. అందులో అగ్రస్థానం మన దేశానిదేనని ప్రత్యేకించి చెప్పనక్కర లేదు. అయితే.. ఇప్పటికే ఆస్ట్రేలియా, జపాన్, న్యూజిలాండ్, యు.కె. దేశాలు రేబీస్ రహిత దేశాలుగా గుర్తించబడ్డాయి. మనదేశంలోనూ కేంద్ర పాలిత ప్రాంతాలైన లక్ష దీవులు, అండమాన్. నికోబార్ దీవులలో రేబీస్ వ్యాధి నిర్మూలించబడింది. నేడు వైద్య శాస్త్రం ఎంతో పురోగతిని సాధించాంది. ఎన్నో ప్రాణాంతక వ్యాధుల నుండి మానవుల్ని రక్షిస్తోంది. కాని.. ఈ నాటికి రేబీస్ వైరస్ కలిగిన కుక్కకాటు వలన వచ్చే రేబీస్ వ్యాధి నుండి మనిషిని ఈ ఆధునిక వైద్య శాస్త్రం సయితం రక్షించలేక పోతున్నది. అయితే.. పిచ్చికుక్క కరిచినా.. వ్యాధి వచ్చాక వైద్యం లేదు కానీ, వ్యాధి రాకముందు.. తగిన జాగ్రత్తలతో చికిత్స పొందడం ద్వారా వ్యాధికి గురికాకుంగా నిరోధించ వచ్చును. ప్రజలనకు ఇదొక గొప్పవరం. ఈ నేపథ్యంలో... ప్రజలు రేబీస్ వ్యాధి విషయంలో శాస్త్రీయ అవగాహన కలిగి ఉండటం ఎంతైనా అవసరం.

రేబిస్ అంటే...

రాబ్డో వైరస వల్ల మానవుల్లో, జంతువుల్లో సంభవించే అనారోగ్యపు ప్రాణాంతక అంత్య దశనే రేబీస్‌గా పేర్కొన వచ్చును. రేబీస్ వైరస్ ఇంతకు ముందే చెప్పినట్టుగా వైరస్ కలిగిన జంతువుల ద్వారా, ఇతర జంతువులకు, మనుషులకు వ్యాప్తి చెందుతోంది. మనదేశంలో 99 శాతం కుక్కల ద్వారానే మనుషులకు రేబీస్ వ్యాపిస్తోంది.

అతి సున్నిత 'సజీవ బుల్లెట్' ఈ వైరస్

రేబీస్ వైరస 180×75 నానో మీటర్ల పరిమాణంలో 'బుల్లెట్' ఆకారంలో ఉంటుంది. ఈ వైరస్ చాలా సున్నితమైనది. ఇథనాల్, అయోడిన్, అమ్మోనియా వంటి రసాయనాలతో అతి సులభంగా నిర్జీవమైపోతుంది. సాధారణ సబ్బులు, ఇతర డిటర్జెంట్‌లు కూడా వైరస్‌ను తేలికగా చంపేయగలవు. 1804లో రేబీస్ వైరస్‌ను 'జింక్' అనే శాస్త్రవేత్త తొలిసారిగా గుర్తించడం జరిగింది.

వ్యాధికి ఎలా కారణమవుతోంది?

వైరస్ కలిగిన జంతువు (కుక్క)ల కాటు (సెలైనా - లాలాజలం) ద్వారా శరీరంలో ప్రవేశించిన రాబ్డిడో వైరస్ దేహ కండరాలలో చేరుతుంది. అక్కడ సంఖ్యాభివృద్ధి చెందుతుంది. తరువాత వైరస్ సమీప పరధీయనాడులను చేరుతుంది. ఆ నాడుల ద్వారా పైకి ఎగబాకి వెన్నుపాము, మెదడులలో ప్రవేశించి, అక్కడి నుండి నాడులు, రక్తనాళాల ద్వారా శరీరమంతా వైరస్ విస్తరిస్తుంది.

రేబీస్ వ్యాధి నివారణలో ప్రజల కర్తవ్యం ఏమిటి?

ప్రాణాంతక రేబీస్ వ్యాధిని నివారించాలంటే జంతువుల పట్ల ముఖ్యంగా కుక్కల పట్ల ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలి.

1. పెంపుడు కుక్కలకు తప్పకుండా వ్యాక్సిన్ ఇప్పించాలి.
2. పిచ్చి కుక్క కరిచిన ఇతర వీధి కుక్కలను, పిల్లులను వెంటనే చంపెయ్యడం మంచిది. పెంపుడు కుక్కలు, గేదెలు, మేకలు, గొర్రెలు, ఆవులు మొదలయిన జంతువులకు వెంటనే యాంటీ రేబీస్ వ్యాక్సిన్ ఇవ్వాలి.
3. విదేశాల నుండి దిగుమతి చేసుకున్న కుక్కలను ఆరు నెలల పాటు వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఉంచాలి.
4. ప్రజల్లో రేబీస్ వ్యాధిపై శాస్త్రీయ చైతన్యం తీసుకు రావాలి. అపుడే రేబీస్ రహిత దేశాల సరసన భారతదేశం చేరుతుంది.

రేబీస్‌కు చికిత్స

రేబీస్ వ్యాధికి గురైన వారికి ప్రత్యేకమైన చికిత్స ఏమీలేదు. ప్రాణం పోయే దాకా తాత్కాలిక ఉపశమన చికిత్స చేయడం తప్ప చేయగలిగిందేమీ లేదు. నొప్పిని తగ్గించే, మత్తును కలిగించే మందులు ఇవ్వడం ద్వారా ఉపశమనాన్ని కలిగించ వచ్చును. రోగికి సేవ చేసే సిబ్బంది తమకు వైరస్ సోకకుండా అప్రమత్తంగా వ్యవహరించాలి. గాయాలను ఓపెన్‌గా ఉంచకూడదు. ముఖానికి మాస్క్‌లు, చేతులకు గ్లౌస్‌లను ఉపయోగించడం మంచిది. చికిత్సలేని రేబీస్‌ను.. పిచ్చికుక్క కరిచిన తర్వాత కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణాంతక వ్యాధి బారిన పడకుండా దాదాపు పూర్తిగా రక్షించుకునే అవకాశం ఉన్నది. సాధారణంగా వ్యాక్సిన్‌లు, వ్యాధి కారక సూక్ష్మజీవులు శరీరంలోకి ప్రవేశించక ముందు ఇవ్వడం జరుగుతుంది. అయితే రేబీస్ వ్యాధి విషయంలో ముందు మాత్రమే కాకుండా తర్వాత కూడా వ్యాక్సిన్ ఇవ్వ వచ్చును. రేబీస్ నిరోధంలో ఇదొక ప్రత్యేక చికిత్సా విధానంగా దీన్ని పేర్కొనవచ్చును.

కుక్క కరిచిన వెంటనే ఏమి చేయాలి?

కుక్క కాటుకు గురైన వెంటనే గాయాల విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టడం ద్వారా 80 శాతం రేబీస్ వ్యాధిని నిరోధించవచ్చునని వైద్య పరిశోధనలు రుజువుచేశాయి. పిచ్చి కుక్క కాటుకు గురై.. నేటికీ ఆరోగ్యంగా... సజీవంగా ఉన్న వారే అందుకు నిదర్శనం.

కుక్క కరిచిన వెంటనే సబ్బు నీటితో గాయాలను, గాయ పరచిన ప్రాంతాన్ని శుభ్రం చేయాలి. ఇంకా వీలుంటే ప్రెజర్‌తో నీరు వచ్చే కుళాయి క్రింద గాయపడిన భాగాన్ని 5 నిముషాలు ఉంచి శుభ్ర పరచడం మంచిది. తరువాత గాయాన్ని స్పిరిట్‌తో గాని, టించర్ అయోడిన్‌తో గాని, సావలాన్‌తో గాని శుభ్ర పరచాలి. గాయాలు ఎంత పెద్దవి అయినా వెంటనే కుట్లు వేయకూడదు. అంతగా అవసరమైతే 48 - 72 గంటల తర్వాత కుట్లు వేయవచ్చును. కుట్లు వేయడం వల్ల వైరస్ నాడులను చేరే అవకాశాలు ఎక్కువ అవుతాయి. వ్యక్తికి వెంటనే టెటానస్ టెక్సాయిడ్ ఇంజెక్షన్, ఇతర వ్యాధులను నిరోధించేందుకు యాంటి బయోటిక్స్ ఇవ్వాలి. రేబీస్ వ్యాధిని నిరోధించేందుకు సాధ్యమైనంత తక్కువ సమయంలో అవసరాన్ని బట్టి యాంటీ రేబీస్ వ్యాక్సిన్ తీసుకోవాలి. కరచినది పిచ్చి కుక్క అని స్పష్టమైతే.. రేబీస్‌ను సమర్థవంతంగా నిరోధించేందుకు, రేబీస్ ప్రత్యక్ష యాంటీ బాడీస్‌తో కూడిన 'యాంటీ రేబీస్' తీసుకోవాలి. కుక్క



మంచి కుక్కా పిచ్చి కుక్కా తెలుసుకునేందుకు 15 రోజుల పాటు కుక్కను గమనిస్తుండాలి. ఒక వేళ కుక్కను చంపితే.. మెదడు, సెలైవాలను పరీక్షకు పంపి వ్యాధిని నిర్ధారించుకోవాలి.

యాంటీ రేబీస్ వ్యాక్సిన్‌లు - సీరమ్‌లు

నేడు రేబీస్‌ను నిరోధించేందుకు అనేక రకాల వ్యాక్సిన్‌లు లభ్యమవుతున్నాయి. వైరస్ శరీరంలో ప్రవేశించిన తర్వాత ఇచ్చే ఏకైక వ్యాక్సిన్‌లు ఇవి. కుక్క కాటుకు గురైన తర్వాత ఎంత త్వరగా ఈ వ్యాక్సిన్‌లు ఇస్తే అంత మంచిది. వైరస్ నాడులను చేరక ముందే వ్యాక్సిన్‌ను ప్రారంభిస్తే మంచి సత్ఫలితాలుంటాయి. వ్యాక్సిన్ మోతాదు తీసుకున్న తర్వాత వారం రోజుల్లో పని చేయడం ప్రారంభిస్తుంది. ఆరు నెలల వరకు వ్యాక్సిన్ ప్రభావం శరీరంలో ఉంటుంది. రేబీస్ వ్యాక్సిన్‌లు ద్రవ రూపంలోనూ లభ్యమవుతున్నాయి. కుందేళ్ళు, గొర్రెలు, మేకలు, చుంచెలుకల మెదడు కణ జాలంతోనూ, బాతుగుడ్లు, కోడిగుడ్లు, సెల్ లేదా టిష్యూ కల్చర్‌ల ద్వారా వ్యాక్సిన్‌లను రూపొందించడం జరుగుతోంది.

చికిత్సపొందే వారు తీసుకోవలసిన జాగ్రత్తలు

- మద్యం సేవించరాదు. మద్యం వ్యాధిని వేగిర పరుస్తుంది.
- మానసిక, శారీరక ఒత్తిడులకు దూరంగా ఉండాలి. ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహించాలి.
- కార్టికోసెటరాయిడ్స్, ఇతర రోగ నిరోధక శక్తిని విచ్ఛిన్నం చేసే మందులు వాడకూడదు.
- రేబీస్ వ్యాక్సిన్‌ను నిర్దేశిత మోతాదుల ప్రకారం క్రమం తప్పకుండా తీసుకోవాలి. లేకపోతే రేబీస్ వచ్చే అవకాశాలు అధికం అవుతాయి.
- కుక్క కాటుకు గురైన వారు రక్తదానం చేయకూడదు.

ఇంతకు ముందు ఒకసారి వ్యాక్సిన్ తీసుకుంటే.. మళ్ళీ కుక్క కరిస్తే

ఒకసారి వ్యాక్సిన్ పూర్తి మోతాదులో తీసుకుంటే, ఆ వ్యాక్సిన్ ప్రభావం శరీరంలో సాధారణంగా ఆరు నెలలపాటు ఉంటుంది. అయితే అందరిలోనూ ఒకే విధంగా ఉంటుందని చెప్పడం కష్టం. అంటే వ్యక్తి శరీరంలో రేబీస్ యాంటీ బాడీస్ ఏ స్థాయిలో ఉన్నాయో మనకు తెలియదు. కుక్క బలంగా కరిస్తే.. మళ్ళీ 0,3,7 రోజుల్లో కనీసం మూడు మోతాదుల వ్యాక్సిన్ తీసుకోవడం శ్రేయస్కరమని వైద్య నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

కరచిన కుక్క పిచ్చిదా, కాదా అన్నది తెలుసుకోవాలంటే...

కరచిన కుక్క పిచ్చిదా, కాదా అన్నది తెలుసుకోవాలంటే ఆ కుక్కను పట్టి చంపకుండా 15 రోజులపాటు బోనులో పెట్టి పరిశీలించాలి. 15 రోజుల తర్వాత కూడా కుక్క బతికి ఉంటే పిచ్చిది కాదని నిర్ధారించవచ్చును. అయితే కుక్కను పట్టి, బోనులో పెట్టి పరిశీలించడం ఆచరణ సాధ్యం కానిది. సాధారణంగా కుక్క ప్రవర్తనలో మార్పు వచ్చి ఎక్కువ మందిని కరుస్తుంటే.. పిచ్చి ఎక్కుతుందని దాన్ని చంపేయడం జరుగుతుంది. చంపిన కుక్క మెదడును, సలైవాలను మైక్రోస్కోప్‌లో పరీక్షించడం ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చును. ఇంకా చుంచెలుక, ఇనాక్యులేషన్, కార్నియల్ పరీక్షలలో కూడా రేబీస్‌ను నిర్ధారించవచ్చును. అయితే ఈ పరీక్షలు చాలా తక్కువ చోట్ల మాత్రమే లభ్యమవుతున్నాయి. కుక్క కరిచినప్పుడు చాలా మంది కుక్కను పట్టించుకోరు. అది ఎటో పారిపోతుంది. అటువంటప్పుడు కుక్క పిచ్చిదా, కాదా అన్నది తెలుసుకోవడం చాలా కష్టం అవుతుంది. తగు జాగ్రత్తలు లేకుండా సాహసించి కరచిన కుక్కను పట్టుకోవడం ప్రమాదకరం. రిస్కుతో కూడినది. అందు వల్లనే చంపడమో, కుక్క పారిపోవడమో జరుగుతుంది. కుక్క విషయం ఎలా ఉన్నా, ఇంతకు ముందే చెప్పినట్లుగా కుక్క కాటుకు గురైన వారు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందులో రాజీ పడితే రేబీస్ పొంచి ఉండే ప్రమాదం ఉంది.

(హెల్త్ హెల్ప్ సౌజన్యంతో) ◆

ఆరోగ్య సలహాల కోసం ప్రశ్నలు పంపండి

ఆదివారం అనుబంధంలో పాఠకుల నుంచి ఆరోగ్య సమస్యలపై ప్రశ్నలు ఆహ్వానిస్తున్నాం. మీ సమస్యలకు నిపుణులైన వైద్యులు పరిష్కారాలు సూచిస్తారు. ప్రశ్నలు సూటిగా, సాధ్యమైనంత క్లుప్తంగా ఉండాలి.

ప్రశ్నలు పంపవలసిన చిరునామా :

సంపాదకులు, ఆదివారం అనుబంధం,
ప్రజాశక్తి దినపత్రిక, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాద్ - 20

✻ అంపశయ్య నవీన్

విద్యావేత్తలొస్తున్నారు....



“మీ కోసం ఎవరో వచ్చారు.. డ్రాయింగ్‌రూంలో కూర్చోబెట్టాను.. వెళ్ళి చూడండి” అంది మా ఆవిడ స్టడీ రూంలో నవల రాయడంలో నిమగ్నమైపోయిన నా దగ్గరకొచ్చి - ఆమె అలా డిస్టర్బ్ చెయ్యడంతో ఒక ప్రపంచంలో సంచరిస్తున్న నేను అకస్మాత్తుగా ఓ కొత్త ప్రపంచంలో కొచ్చిపడ్డట్టయింది.

“రాసుకుంటున్నప్పుడు ఇలా డిస్టర్బ్ చెయ్యొద్దని నీకెన్నిసార్లు చెప్పాను... ఇలా డిస్టర్బ్ చేస్తే ఆలోచన్ల చెయిన్ తెగిపోతుంది... మళ్ళీ దాన్ని అతికించడం చాలా కష్టం. రాసుకుంటున్నప్పుడెవరైనా నా కోసం వస్తే ఇప్పుడాయన రాసుకుంటున్నారు. సాయంత్రం రండని చెప్పాలని...” అన్నాను.

నేనలాగే చెప్పేదాన్ని... కానీ ఆయన సరికొత్త సాంట్రో కార్లో చాలా దూరం నుంచి వచ్చినట్టుగా కనిపించాడు.... మనిషిని చూస్తే చాలా ఇంపార్టెంట్ మనిషిలా ఉన్నాడు. పైగా ఆయన మీ స్టూడెంటట... ఓ ఫైవ్ మినిట్స్ మీతో మాట్లాడాలంటున్నాడు... అందుకనే మిమ్మల్ని డిస్టర్బ్ చెయ్యక తప్పలేదు” అని చెప్పి ఆమె వెళ్ళిపోయింది.

సాంట్రో కార్లో వచ్చిన అంత ఇంపార్టెంట్ వ్యక్తి ఎవరై ఉంటారా అని కొంచెం ఆశ్చర్యపడుతూ డ్రాయింగ్ రూంలోకెళ్ళాను.

అక్కడో అందమైన యువకుడు కూర్చొని ఉన్నాడు. చాలా ఖరీదైన సఫారీ సూటు వేసుకున్నాడు... కళ్ళకు రేబాన్ కళ్ళజోడు పెట్టుకున్నాడు... అతని దగ్గర్నుండి చాలా ఆహ్లాదకరమైన సెంట్ వాసనేదో వస్తోంది... అతన్ని ఇదివరకెప్పుడు చూశానో నాకు గుర్తు రాలేదు. “ఎవరు నువ్వు?” అన్నట్లుగా నేనతనికేసి చూశాను. “నన్నుగుర్తు పట్టలేదా సార్? నా పేరు ప్రవీణ్. 1992 నుండి 95 వరకు నేను మీ స్టూడెంట్ని... మీరు చెప్పిన ఎకనామిక్స్ పాఠాలు నాకింకా గుర్తున్నాయి” అంటూ అతడు కళ్ళకు పెట్టుకున్న గ్లాసెస్ తీసేశాడు. అతన్ని పరీక్షగా చూశాక నాకు గుర్తొచ్చింది. నేను భద్రాచలంలో పని చేస్తున్న రోజుల్లో అతడు బి.ఏ. చదివాడని...

“హా! ప్రవీణ్! నువ్వా... వెంటనే గుర్తు పట్టలేదు. సారీ... నువ్వప్పుడు చాలా సన్నగా ఉండేవాడివి... ఇప్పుడు బాగా ఒళ్ళు చేశావు... చాలా ఛేంజొచ్చింది నీలో” “అవును సార్! సీ ఛేంజ్ ఇన్‌మీ... ఓ పల్లెటూర్లో చాలా దీనంగా, హీనంగా ఉండేవాడిని... అప్పటి నేను, ఇప్పటి నేను ఒకరమేనంటే మీకేకాదు... నాకూ నమ్మబుద్ధికాదు...” అన్నాడతడు.

“ఏం చేస్తున్నావిప్పుడు? ఏదన్నా జాబ్ చేస్తున్నావా? నిన్ను చూస్తే ఏ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌వో అయ్యావనుకుంటున్నాను..”

“ఐ.ఏ.యస్. ఆఫీసర్ చాలా కష్టపడాలి సార్!... అంతకష్టపడకుండానే అంతకన్నా ఇంపార్టెంట్ పర్సన్నే అయ్యాను” అన్నాడు ప్రవీణ్.

“ఏమయ్యావు?”

“పెద్ద ఎడ్యుకేషనిస్టునయ్యాను సార్! బి.ఏ. అయిపోయాక, ఎం.ఏ. చేశాను. తర్వాత బి.ఎడ్. చేసి గవర్నమెంట్ టీచర్‌నయ్యాను... టీచర్‌గా ఉంటే గొర్రెతోక ఎంతకాలమైనా బెత్తెడే అన్నట్టుగా ఉంటుందని టీచర్ జాబ్‌కు రిజైన్ చేశాను. టీచర్ జాబ్‌లో ఉన్నప్పుడే నాకు పెళ్ళయ్యింది. మా మామగారో ఐదారులక్షలు కట్నమిచ్చారు. ఆ డబ్బుతో ఓ స్కూలు పెడదామని మా ఆవిడ సలహా ఇచ్చింది. ఆమె కూడా బి.ఏ. చేసి బి.ఎడ్. చేసింది. ఇద్దరం కలిసి మహబూబాబాద్ దగ్గర ఓ ఇంగ్లీషు మీడియం స్కూలు స్టార్టు చేశాం.... ఓ గొప్ప ఇంగ్లీషు మీడియం స్కూలు పెడుతున్నామని, కేరళ నుంచి టీచర్లను తీసుకొస్తున్నామని బ్రహ్మాండమైన పబ్లిసిటీ ఇచ్చాం. మంచి రెస్పాన్సొచ్చింది... ప్రభుత్వ పాఠశాలల్లో అదీ తెలుగు మీడియంలో చదివిస్తే పిల్లలకేమీ రాదనీ, వాళ్ళ భవిష్యత్తు అంధకారమని ఇవ్వాళ్ళ చాలా మంది తల్లిదండ్రులు అనుకుంటున్నారు... ఈ కారణం వల్ల ఇంగ్లీషు మీడియం స్కూలు పెడుతున్నామనగానే తల్లిదండ్రుల తమ పిల్లల్ని తీసుకొచ్చి మా స్కూల్లో అడ్మిట్ చేశారు. దాంతో ఫీజులు, డొనేషన్లు బాగానే వచ్చాయి. రెండు మూడేళ్ళలోనే బ్రేక్ ఈవెనొచ్చేసింది. ఈలోగా హాస్టల్ సౌకర్యం కూడా కల్పించాం.... దాంతో మా స్కూలు స్ట్రెంగ్త్ ఇంకా పెరిగిపోయింది. రెండు మూడేళ్ళ నుండి టెంత్ పరీక్షల్లో మా స్కూలుకు ర్యాంకులు కూడా వచ్చాయి. పోయిన సంవత్సరమే మేము జూనియర్ కాలేజి కూడా స్టార్ట్ చేశాం. ఈ సంవత్సరం మాకో ఇంజనీరింగ్ కాలేజి కూడా సాంక్షనయ్యింది. ఇప్పుడు మీ దగ్గరకెందుకొచ్చానంటే ఈ నెల పదిహేనో తేదీ నాడు మా స్కూలు వార్షికోత్సవం... మన జిల్లా మంత్రిగారు చీఫ్ గెస్ట్‌గా వస్తున్నారు.. మీరు మా గెస్టాఫ్ ఆనర్‌గా వచ్చి మా పిల్లలకు మీ చేతుల మీదుగా ప్రైజులిచ్చి వాళ్ళను మీరు దీవించాలి. మీరంగీకరిస్తే ఇన్విటేషన్ కార్డు మీద మీ పేరు ప్రింట్‌చేస్తాను...” అన్నాడు ప్రవీణ్.

“నీకెప్పుడో నాలుగు పాఠాలు చెప్పానన్న గౌరవంతో నువ్వు నన్ను వెతుక్కుంటూ వచ్చి ఇంత ఆప్యాయంగా ఆహ్వానించాక రాకుండా ఎలా ఉంటాను. తప్పకుండా వస్తాను” అన్నాన్నేను.

“థాంక్యూ సార్! థాంక్యూ మీకారోజు కారు పంపిస్తాను. సాయంత్రం రెండింటికల్లా రెడీగా ఉండండి” అని చెప్పి అతడు వెళ్ళిపోయాడు.

ఒక ఏవరేజ్ స్టూడెంట్‌గా ఉండే ప్రవీణ్ ఇంత గొప్పవాడయ్యాడంటే ఆశ్చర్యపడ్డాను. అతడు కింది మధ్యతరగతి కుటుంబానికి చెందిన వాడని నాకు తెలుసు. ఆ ప్రవీణ్ ఇప్పుడు లక్షాధికారైపోయి సాంట్రో కార్లమీద తిరిగే స్థాయికెదిగాడంటే సంతోషించకుండా ఎలా ఉండగలను.

పదిహేనవ తేదీనాడు నేను ప్రవీణ్ నడుపుతున్న స్కూలుకెళ్ళాను. ఆ రోజు ఎక్కడ చూసినా ప్రవీణ్ నడుపుతున్న స్కూలుకు సంబంధించిన బ్యానర్లే. ర్యాంకులు తెచ్చుకున్న విద్యార్థుల ఫోటోలే... అన్ని పత్రికల్లోనూ ఫుల్ అడ్వర్టయిజ్‌మెంట్లే... ప్రవీణ్ కేవలం పబ్లిసిటీ మీదనే ఎన్ని లక్షలు తగలేసి ఉంటాడో ఊహించలేకపోయాను.

పదెకరాల క్యాంపస్‌లో ఓ పక్క హైస్కూలు మరో పక్క జూనియర్ కాలేజి... ఇంకో పక్క రాబోయే ఇంజనీరింగ్ కాలేజి... ఇదంతా ఒకప్పుడు ప్రభుత్వ భూమేనట... నామకార్థంగా ప్రభుత్వానికి కొంచెం డబ్బు చెల్లించి ప్రవీణ్ ఈ భూమిని తన స్వంతం చేసుకున్నాడట...

స్కూలు బయటికెంత ఆర్భాటంగా కనిపించిందో లోపలంత మామూలుగా కనిపించింది. రిసెప్షన్, హెడ్‌మాస్టర్ రూం చాలా గ్రాండ్‌గా వున్నాయి... లోపలికెళ్ళి చూస్తే చాలా క్లాసురూముల్లో విరిగిపోయిన బెంచీలు కనిపించాయి. సిమెంట్ రేకులతో కప్పబడిన క్లాసురూముల్లో పరిశుభ్రత అంతమాత్రంగానే ఉన్నట్టనిపించింది. హాస్టల్లోకెళ్ళి చూసినా పరిస్థితి అలాగే ఉంది. టాయ్‌లెట్స్ కంపుకొడ్తూ కనిపించాయి... ఆ స్కూల్లో పని చేస్తున్న టీచర్స్‌తో కూడా కాసేపు మాట్లాడాను.. వాళ్ళకెవరికీ ఇంగ్లీషు సరిగ్గా మాట్లాడటమే రాదనిపించింది. చూడటానికి క్వాలిఫికేషన్స్ పెద్దవే..వాళ్ళకు చెల్లించబడే జీతాలు కూడా చాలాతక్కువే అని తెలిసింది. నెలకు పదిహేనువందల నుండి రెండు వేలిచ్చి వాళ్ళతో 24 గంటలూ పని చేయించుకుంటారని తెలిసింది.

పట్నాల్లోనూ, పల్లెటూర్లలోనూ ఇంగ్లీషు మీడియం స్కూల్స్ మీద మోజు విపరీతంగా పెరిగిపోతున్నది. ఈ కారణం వల్లనే ప్రవీణ్‌లాంటి వాళ్ళు ప్రైవేట్‌గా ఇంగ్లీషు మీడియం స్కూల్స్ స్థాపించి తెల్లారేటప్పటికి లక్షాధికారులైపోతున్నారు. అటు టీచర్లతోనూ, విద్యార్థులతోనూ బండచాకిరి చేయించి ర్యాంకులు తెచ్చుకుంటున్నారు.. అది చూసి తల్లిదండ్రులు మురిసిపోతున్నారు. పిల్లల్లో సహజంగా ఉండే ప్రతిభా పాటవాలు నశించిపోతున్నాయి. అందరికీ తాను ఉచితంగా నేర్పించాల్సిన విద్యను ప్రైవేట్ వాళ్ళ చేతుల్లో పెట్టేసి మన ఘనత వహించిన ప్రభుత్వం చేతులు కడుక్కుంటున్నది. ఇక ఈదేశాన్నెవరు రక్షిస్తారు? ◆

తులాభారం

స్వర్గంలో వివాహాలు నిర్ణయించబడతాయి
భూలోకంలో పెళ్ళిళ్ళు జరుగుతాయి
దివిలో కట్నాలు నిర్దేశింపబడతాయి
ధరణిలో వరదక్షిణలు సమర్పించబడతాయి!
అత్తా ఒకింటికోడలని మరచిన అమ్మ
అబ్బాయిని విపణివీధిలో తులాభారం పెట్టగా
కోడలూ కూతురని మరచిన తండ్రి
దేశ విదేశాల టెండర్లకు ఆహ్వానం!
నెత్తిమీద వంద ప్రాంశరీ నోట్లు
గుండెల మీద నూరు కుంపట్లు మోసే
అమ్మాయి తండ్రి అత్యధిక టెండరుకు
అబ్బాయి కైవసం!
కలవారి సంబంధం కళ్ళు జిగేలుమనేలా
పుడమంతా పందిరివేసి
ఆకాశం చాందినీకట్టి
నక్షత్రాలు తోరణాలు చేశాక
సూర్యచంద్రులు ద్వారపాలకులు!
పంచభూతాలు పనులు మాని
రెప్పపాటు మరచి చూస్తుంటాయి
వలసపోయిన ఇండియా తిరిగొచ్చి
అమెరికా సంస్కృతి పంచి పండిస్తుంది
వంటలూ పిండివంటలు రాసులై
చూపుకందని భోజనపంక్తులు!
శోభనం రాత్రి జాగారమై
అమ్మాయి మౌనవ్రతం ఆశ్రయించటం చూసి
ముది ముత్తైదువల రంధ్రాన్వేషణ
అక్షరాస్యులు నిఘంటువులు పరిశీలన!
అబ్బాయి అమెరికా వెళ్ళాక
అమరలోకంలో ముద్రించిన అంకెతప్పంటూ
సరిదిద్దిన కట్నం అంకె డాలర్లలో చిత్రీకరణ
దిక్కుతెలియని అమ్మాయి తండ్రి
ఇంటి దిక్కు కానక కూర్చుంటే
అమ్మాయి ఊపిరి పంకా వురికి అర్పితం!
నీతిని మూతగట్టిన నల్లకోట్లు కాపుకాస్తాయి
న్యాయాన్ని చితకబాదిన లాఠీలు రక్షణ ఇస్తాయి
వధువుది దుఃఖాంతం
వరుడుది సుఖాంతం
వివాహం విషాదాంతం!

- అడిగోపుల వెంకటరత్నమ్

రాబందుల రెక్కల చప్పుడు

ఎండమావి వ్యవసాయంలో
ఇక పండని రైతు కలలు
బోసిపోయిన ఆకాశ కేన్వాసుపై
కన్నీటి రంగుల ఆకలి చిత్రాలు
రెక్కలు చాచిన కరువు రక్కసి
బక్కచిక్కిన రైతుపై బల ప్రయోగం చేసింది
పాలకుల నిర్లక్ష్యం పడగనీడై
గొంతు దిగని ముద్ద కన్నీరై జారింది
అటకెక్కిన నీటి ప్రాజెక్టుల
నీటి మునక - నిత్యం... ఆకలి చావులే
ముంచుకు వచ్చే మరణ మృదంగపు
మృత్యు ఘంటికల ఘోష
రాబందుల రెక్కల చప్పుళ్ళ ఆగమనానికి
కరువు కరాళ నృత్యం చేస్తోంటే
ఫిడేలు రాగం వాయిస్తోన్న
ప్రభుత్వం పనితీరుకిది
నిలువెత్తు నిదర్శనం

- మార్కాపురం శ్రీనివాసరావు

✻ శ్రీనివాసరాజు



చేతిలోని కారుబొమ్మను సరదాగా 'ఇది నాకు ఇస్తావా?' అంటూ గోముగా అడిగాను 'ఊం... నాదీ...!!' అంటూ గబుక్కున దాచేసుకున్నాడు రెండేళ్ళ మాచంటి. తిన్నగా మాటలు రావు. ఏది చెబితే అది వినాల్సిన అమాయకపు పసివయసులో కూడా వాడికి తన వస్తువుల మీద ఎంత మమకారం! ఎంతటి జాగ్రత్త!! కాలంతో పాటు పిల్లల ప్రవర్తనలో కూడా ఎంతమార్పు వచ్చింది అనిపించింది ఆ క్షణాన!

ఇచ్చి పుచ్చుకునే ధోరణి అలవాటు చేయాలి

సాధారణంగా పిల్లలు తొమ్మిది లేక పది నెలల వయసులో తమ చేతిలో ఏ వస్తువున్నా ఇస్తావా అని సంజ్ఞ చేస్తే చాలు బోసినవ్వులు ఒలకబోస్తూ చప్పున ఇచ్చేస్తారు. కాని రెండు సంవత్సరాల వయస్సు వచ్చేటప్పటికి 'నేను ఇవ్వను నాది నాకు కావాలి' అనేస్తారు. పిల్లల్లో వచ్చిన ఈ మార్పే పెద్దల్లో ఆశ్చర్యం కలిగిస్తుంది.

'మా బాబు ఇది వరకు తన చేతిలో ఏ వస్తువున్నా" అలా అడగగానే ఇలా ఇచ్చేసేవాడు. ఇప్పుడేంటి అన్నీ తనకే కావాలంటున్నాడు. కాలంలో ఎంతమార్పు వచ్చింది. ఇప్పటి నుండే ఇంత స్వార్థ బుద్ధి అయితే ఎలా?!' అని చాలా మంది పెద్దలు ఆలోచిస్తారు. కాని అది సరైన విధానం గాదు.

రెండు సంవత్సరాల వయసు వచ్చేసరికి పిల్లల్లో ఆలోచనా శక్తి మారుతుంది. ఆ వయసులో అన్ని వస్తువులూ తమకే కావాలనడం, ప్రతిదాన్ని 'నాది...!' అని సాగదీయడం. ఎప్పుడైతే ఒక వస్తువు తనది అన్న ఆలోచన కలిగిందో ఇక దాన్ని ఎవ్వరికీ ఇవ్వకూడదనే ఆలోచన అంకురిస్తుంది. ఇవన్నీ పిల్లల పెరుగుదలలో సహజంగానే కనిపించే లక్షణాలు అని పిల్లల మనస్తత్వ శాస్త్రవేత్త తెలియజేశారు.

ఈ వయసులోనే పిల్లల్లో తమ వయసుగల ఇతర పిల్లలతో కలిసి ఆడుకోవాలని ఉత్సాహం కలుగుతుంది. తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటూ ఉంటారు. ఆ సమయంలోనే ఏ వస్తువునైనా ఇతరులతో కలిసి పంచుకోవాల్సిన అవసరం కలుగుతుంది. కొంతమంది పిల్లలు తమ వద్ద వున్న తినుబండారాలను, ఆటవస్తువులను పక్కనున్న తోటి వారికి ఇస్తుంటారు. మరికొంతమంది పిల్లలు మాత్రం అలా అసలు ఇవ్వరు. పక్కవారికి ఏ మాత్రం ఇవ్వడానికి ఇష్టపడరు.

ఈ వయసులో వుంటే ఇలాంటే పిల్లల్లో దాగి వున్న ఈ స్వార్థ గుణాన్ని ఆదిలోనే అంతమొందించడానికి తల్లిదండ్రులు, పెద్దలు కృషి చేసి పిల్లల ఆలోచనా సరళిని మార్చాలి.

చిన్నతనం నుండే పిల్లల్లో ఇచ్చి పుచ్చుకునే ధోరణి అలవాటు చేయాలి. పరస్పర సహకార పద్ధతి ద్వారా కలిగే ప్రయోజనం, ఉపయోగం గురించి ఆ లేత మనసులకు హత్తుకుపోయేటట్లు అర్థమయ్యేలా వివరించాలి. చూసిన ప్రతి వస్తువూ తనకే కావాలనుకోవడం, ఇతరులకు ఇవ్వననడం మంచి అలవాటు కాదని దాని వల్ల అందరూ చెడ్డవారిగా జమకడతారని, స్వార్థ గుణం హానికరం అని, దీనివల్ల స్నేహితులు దూరమవుతారని వివరించాలి.

ఈ ఇచ్చి పుచ్చుకునే ధోరణి ద్వారా సమాజంలో నలుగురితో కలిసి మెలసి ఉండే తత్వం అలవడి పరిధి పెరుగుతుంది. స్నేహ శీలత్వం పెరిగి ఎంతో విలువైన సమయం, ధనం ఆదా అయ్యే అవకాశాలుంటాయి. ఈ విధానం వల్ల భవిష్యత్తులో పిల్లలు సమాజంలో మంచి పేరు తెచ్చుకుని రాణించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

తను ఎదుటి వారి అవసరాలు తీర్చనపుడు తన అవసరాలను కూడా ఎదుటి వారు తీర్చలేరు. ఒంటరిగా సాధించలేనిది సమిష్టిగా, సహకార పద్ధతిలో సులువుగా సాధించవచ్చు. ఇది ప్రతి ఒక్కరికీ అత్యంత అవసరం అని అందరికీ అర్థమయ్యేటట్లు వివరించాలి.

సాధారణంగా కొన్ని కుటుంబాల్లో ఒకరిని మించి ఎక్కువ తోబుట్టువులు వుంటే ప్రతి ఒక్కరూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ ఉన్న వస్తువులను ఒకరికి ఒకరు పంచుకుంటూ సహకరించుకునే గుణం సహజంగా అలవాటు అయిపోతుంది. అలా కాకుండా కొన్ని కుటుంబాల్లో ఒక్కరే పిల్లలు ఉండడం, వారిమీద తల్లిదండ్రులు అతి ప్రేమాభిమానాలు చూపిస్తూ గారాబం చేసి వారిలో స్వార్థ గుణం పెంచి పోషిస్తారు. ఇలాంటి వర్గానికి చెందిన పిల్లలు స్వార్థంతో తమ వస్తువులుగాని, పదార్థాలుగాని పక్కవారికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వరు. పెద్దలు కూడా ఈ ఏకైక సంతానాలను అతి జాగ్రత్తగా పెంచే నేపథ్యంలో పక్క పిల్లల్తో కలవనీయకుండా పిల్లల్లోని స్థాయీ భేదాలను దృష్టిలో పెట్టుకుని వారిలో అంతరాలు కలిగించి పిల్లలను ఒంటరిని చేసి స్వార్థ పూరితంగా పెంచి పోషిస్తారు. దీనిద్వారా పిల్లల్లో చిన్ననాటి నుండి అలవాటవుతుంది. ఇతరులతో కలవడానికి గాని, ఇచ్చి పుచ్చుకునే ధోరణికి గాని దూరంగా వుంటారు.

ఈ విషయం గురించి పెద్దవారు విజ్ఞతతో ఆలోచించి తమకున్నది ఏకైక సంతానమే అయినా, తాము ఎంత హోదాలో వున్నా, ఎంత ఉన్నత స్థాయికి చెందిన వారైనా తమ పిల్లలను సమాజంలో ఏకాకులను చేసి సహకార పద్ధతి కొరవడేటట్లు చేయకూడదు.

తల్లిదండ్రులు-పెద్దలు తమ సంతానం పట్ల ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఇతర పిల్లల ద్వారా కలిసి మెలసి ఆడుకునే అవకాశం కల్పించాలి. అలా వుండటం వల్ల కలిగే ఆనందానుభూతులు పిల్లలకు ప్రత్యక్షంగా పరిచయం చేయాలి. పిల్లలను అస్తమాను ఒంటరి జీవితాలకు గురి చేయవద్దు. ఎప్పుడూ ఇంట్లోనే ఉండమని కట్టుబాటు చేయకూడదు. ఎప్పుడూ కాకపోయినా అప్పుడప్పుడైనా తమ పిల్లలకు బాహ్య ప్రపంచంతో, స్నేహితులతో సంబంధం కలిగించాలి. దీనిద్వారా పరస్పర సహకార ధోరణే గాక స్నేహతత్వం కూడా చక్కగా అలవడుతుంది. సంఘంలో చక్కని స్నేహశీలురుగా గుర్తింపు దక్కడానికి, తద్వారా ఉత్తమ పౌరులుగా పెరగడానికి అవకాశం కలుగుతుంది. ◆

భయపెట్టిన బొమ్మలు

ఆదివారం కావడంతో బుడ్డోడికారోజు బడిలేదు. ప్రకృతిని ప్రత్యక్షంగా చూస్తూ కాన్వాస్‌పై చిత్రించాలని బ్రష్షులు, రంగులు, డ్రాయింగ్ పేపర్లు భుజాన వేసుకుని అడవిదారి పట్టాడు. చుట్టూ ఎత్తైన వృక్షాలు, వాటి వెనక పర్వతాలు, చిక్కటి అడవి పొదలు, కింద పచ్చటి పచ్చిక... ఆ ప్రదేశం వాడికి బాగా నచ్చింది. వెంటనే తన సామాగ్రిని తీసి రకరకాల దృశ్యాలు గీస్తూ వాటికి రంగులద్దసాగాడు. ఇంతలో 'గాండ్రు... గాండ్రు' అంటూ పులి అరుపు వినిపించింది. వెంటనే సరంజామా అంతా తీసుకుని చెట్టెక్కాడు. వాసన పట్టిన పులి వెతుక్కుంటూ బుడ్డోడి దగ్గరకొచ్చింది. 'నువ్వు కిందకు దిగకపోతావా? అప్పుడు తినకపోతానా?' అనుకుంటూ అదే చెట్టు కింద నాలుకతో మీసాలు నాక్కుంటూ కూర్చుంది పులి.

బుడ్డోడు భయపడకుండా డ్రాయింగ్ పేపరుమీద చకచకా పెద్ద పులి బొమ్మ గీశాడు. తర్వాత మరో షీట్ మీద ఏనుగు బొమ్మ వేశాడు. ఆ రెండు బొమ్మల్ని ఒకేసారి పులి ముందు పడేట్టు విసిరేశాడు. పరీక్షగా చూసిన పులి ఉలిక్కిపడింది. గబాల్న లేచి అడవిలోకి పరుగందుకుంది.

చాలా దూరం పోయాక దానికో గుంటనక్క కనిపించింది. 'ఎందుకలా పరిగెత్తుతున్నావు. నిన్ను చూస్తుంటే భయంతో పారిపోతున్నదానిలాగున్నావే' అంది. 'నిజమే మిత్రమా. ఇంత భయం నాకెప్పుడూ కలగలేదంటే నమ్ము. ఆహారంకోసం వెతుకుతుంటే చిన్న బాలుడు కనిపించాడు. లేత మాంసం. ఇవాల్టికి సరిపోతుందనుకున్నాను. కాని నేను వెళ్లేసరికి వాడు చెట్టుమీదున్నాడు. దిగగానే తిందామని అక్కడే తిష్టవేశాను. కాని ఆ బుడ్డోడు ఏం చేశాడో తెలుసా? వెంటనే తన జోలెలోంచి మూరెడు పొడవున్న మంత్రదండం తీసి ఏదో గొణుక్కుంటూ నావైపు చూస్తూ పేపర్‌మీద తిప్పాడు. అంతే. నాకంటే అందమైన, బలిష్టమైన పెద్దపులి, ఈ అడవిలోనే లేనంత గొప్ప ఏనుగొకటి తయారయ్యాయి. 'ఇక్కడ్నుంచి వెళ్లకపోయావో? మరో జంతువును తయారుచేసి, నీమీదకు వదుల్తా' అని వాటిని నామీదకు విసిరేశాడు. వాటిని చూడగానే నా కాళ్లూచేతులు చల్లబడ్డాయి. అందులో ఒక్క జంతువు చాలు నన్ను చంపేయడానికి. మొన్న తొండంతో ఏనుగు కొట్టిన దెబ్బ కారణంగా తొంటి ఇంకా కలుక్కుమంటూనే వుంది. అందుకే వాడు చెట్టుదిగినా అందకుండా పరిగెత్తుతున్నాను' అంది.

'చిన్న పిల్లవాడేంటి? నీ మీదకు జంతువుల్ని సృష్టించి విసిరేయడమేంటి? నాకంతా చిత్రంగా వుంది. వాడు మనిషయితే మనం తినాలికాని భయపడకూడదు. నీకేం భయం లేదు. నీ ప్రాణానికి నాప్రాణం అడ్డు వేస్తాను. సరేనా' అంటూ తన తోకతో పులితోకను కలిపి గట్టిగా ముడివేసింది. పులికి ధైర్యం చెబుతూ చెట్టువైపు లాక్కొచ్చింది.

అవి రెండూ తనవైపు రావడాన్ని బుడ్డోడు చూశాడు. గబగబా బ్రష్షు, పేపరు తీసుకుని బొమ్మలు వేశాడు. పులిని లాక్కొస్తున్న నక్క ముందుకు ఆ పేపరు విసిరేశాడు. కోరలు బైటపెట్టి నాలుక వేలాడేసి దట్టంగా బొచ్చువున్న తోడేలు వంటి పన్నెండు కుక్కలు మీద పడడానికా అన్నట్టు కసికొద్దీ పరిగెత్తుకొస్తున్నాయి. వాటిని చూసిన నక్క 'నిజమే నేను ఏమో అనుకున్నా. ఆ సంచిలో యింకా ఎన్ని జంతువుల్ని దాచుకున్నాడో? ఈ కుక్కల్ని చూస్తుంటే నాకు మృత్యువును చూస్తున్నట్టే వుంది. కొంపదీసి వీటికి ప్రాణం పోస్తే మనిద్దరి శరీరాలు వేయి ముక్కలవడం ఖాయం' అంది భయంభయంగా నక్క

'పేపర్‌మీది బొమ్మలేగదా. మనల్నేం చేయగలవు అన్నావుగదా' అంది పులి.

'కాని...నిముషాల్లో డజను కుక్కల్ని సృష్టించినవాడికి వాటికి ప్రాణం పోయడం ఒక లెక్కా. అదేకనుక జరిగితే మనం ప్రాణాలతో ఇక్కడ్నుంచి పోలేం. వాటికి ప్రాణం పోయకముందే పరుగెత్తు' అంది తోకముడిని విప్పేస్తూ నక్క.

ముందు పులి, వెనుక నక్క పిక్కబలం కొద్దీ చాలా దూరం పరిగెత్తాయి.

ఇహ అప్పుడు మన బుడ్డ ఆర్టిస్ట్ చెట్టు దిగాడు. చిత్రకళా సామాగ్రినంతా చంకన పెట్టుకుని, వేసిన బొమ్మల్ని చేతపట్టుకుని, అమ్మకు చూపించేందుకు ఇంటి దారి పట్టాడు.

పుప్పాల కృష్ణమూర్తి



క్విజ్-66

1. న్యూటన్‌ను ఈ అక్షరంతో గుర్తిస్తారు?
   ఎ.ఎన్ బి. ఎమ్
2. 'ఛత్రపతి' అన్న బిరుదు ఎవరికుంది?
   ఎ.నానాజీ బి. శివాజీ
3. 'పంచశీల'పై సంతకం చేసిన చైనా ప్రధాని?
   ఎ. చౌయన్‌లై బి. మావో
4. పెళుసుదనంగల ఇనుము?
   ఎ. పోత ఇనుము బి. చేత ఇనుము
5. బొమ్మల లిపి ఎవరిది?
   ఎ.సింధుప్రజలు బి.ఆర్యులు
6. దేశం గర్వించదగ్గ తైలవర్ణ చిత్రకారులెవరు ?
   ఎ. రవివర్మ బి. విష్ణువర్మ
7. 'హక్కు' అంటే...?
   ఎ. పోగొట్టుకోవడం బి. కలిగివుండడం
8. మండడానికి సహాయపడే వాయువు ఏది?
   ఎ.కార్బన్‌డైఆక్సైడ్ బి. ఆక్సిజన్
9. పొడవుయొక్క అతి చిన్న ప్రమాణము?
   ఎ.మిల్లీ లీటరు
   బి.మిల్లీ మీటరు
10. ఈ ఫొటోలోని వ్యక్తి ఎవరు?
    ఎ.భీష్మసహానీ
    బి. ప్రేమ్‌చంద్

నాపేరేంటంటే...జి...జి...!



చిన్నారి చిత్రకారులు

కుంజా సంతోష్, 10వ తరగతి, లిటిల్ ఫ్లవర్స్ కాన్వెంట్, భద్రాచలం.

పి.గణేష్, ధర్మన్నగూడ, మాచారం, రంగారెడ్డి.

ఎం.హరీష్ కుమార్, 10వ తరగతి, శ్రీవిశ్వశాంతి పబ్లిక్‌స్కూల్, చినకాకాని, గుంటూరు.



జి.వినీత, 8వ తరగతి, సెయింట్ పాయిస్ గరల్స్ హైస్కూల్, రామ్‌నగర్, హైదరాబాదు.

నకలు బొమ్మ తియ్యాలనుకుంటున్నారా?

అప్పుడప్పుడు వార్తాపత్రికల్లో నవ్వు తెప్పించే బొమ్మలు కనిపిస్తుంటాయి. వాటిని చూడగానే మీకు కత్తిరించుకోవాలనిపిస్తుంది. కానీ పెద్దవాళ్లు ఆ పని చెయ్యనివ్వరు. మీకేమో ఆ బొమ్మ కావాలి. అప్పుడు మీ ధ్యాసంతా ఆ బొమ్మమీదే వుంటుంది. అవునా. ఈవారం మేజిక్ జాగ్రత్తగా వింటే మీరు ఎంచక్కా ఆ బొమ్మల నకలు తీసుకోవచ్చు. అదెలాగో తెలుసుకుందామా...

నాలుగుపాళ్ల నీటిని ఒక పాలు టర్పంటైనుతో కలపండి. తర్వాత ఒక చిన్న సబ్బు ముక్కను దానిలో వేసి (ఇది అగ్గిపెట్టెలో సగం వుండాలి) మిశ్రమాన్ని బాగా కలపండి. సబ్బు తొందరగానే కరుగుతుంది. కాని టర్పెంటైనూ, నీళ్లు విడిపోకుండా చేస్తుంది.

ఇప్పుడు మీరు ఏ బొమ్మనైతే నకలు తీయాలనుకుంటున్నారో... దాన్ని టేబుల్‌మీద పెట్టండి. ఆ బొమ్మమీద మనం తయారు చేసుకున్న మిశ్రమంతో కొద్దిగా తడపండి. అప్పుడు దానిమీద ఒక తెల్ల కాగితాన్ని వుంచండి. తర్వాత ఆ కాగితంమీద చెంచాతో రుద్దండి. టర్పెంటైన్ తగిలినంత వరకు సిరా కరుగుతుంది. అప్పుడు మీ కాగితంమీద బొమ్మ పడుతుంది.అంతే.



క్విజ్ 65 జవాబులు

బ్రెజిల్ 2. 10000 3. లూయిస్‌కారల్ భ్రమణచలనం 5. ఎవరెస్టు 6. నైలు 7. రుతి 8. చంద్రగుప్తవిక్రమాదిత్యుడు 9. సానియా ర్జా 10. టైసన్

క్విజ్ 64కి సరైన సమాధానాలు రాసిన వారు :

వి.యేసేబు, 10వ తరగతి, **వి.పుల్లారావు** 0వ తరగతి, యర్రగొండపాలెం, ప్రకాశం. **జి.సంతోష్**, నకాపల్లి, విశాఖ. **ఎస్.పాండురంగారావు**, 7వ తరగతి, డీపేట, గుంటూరు. **పి.విద్యాధరరావు**, 7వ తరగతి, దక్. **జి.జగదీశ్**, 7వ తరగతి, **డి.జానీ**, 6వ తరగతి, న్నూరు, గుంటూరు. **టి.మహేంద్రకుమార్**, 10వ రగతి, గవరపాలెం, విశాఖ.

కలం స్నేహం

ు: దొంతు సతీష్‌కుమార్,
ుసు : 12సం॥
ువు :7 వతరగతి
బీలు : కథలు చదవడం,క్యారమ్స్ ఆడడం, డ్రాయింగ్ యడం, బబుల్‌గమ్ టాటూస్ వేసుకోవడం, స్టాంపులు కరించడం.
ర్తి చిరునామా : దొంతు సతీష్‌కుమార్, సన్నాఫ్ డి.తిరుపేలయ్యశెట్టి, /18సి-2, గరుగువీధి, కడప.

ు: బొగ్గు భాగ్యలక్ష్మి,
ుసు : 16సం॥
ువు :10వతరగతి
బీలు : పుస్తకాలు చదవడం, డ్రాయింగ్‌వేయడం,క్యారమ్స్ డడం, స్నేహితులతో మాట్లాడడం.
ర్తి చిరునామా :బొగ్గు భాగ్యలక్ష్మి, ఆనంద్‌నగర్, అంబర్‌పేట్, దరాబాదు-500039.

ు:ఎస్.డి.నిరంజన్,
ుసు : 16సం॥
ువు :10వతరగతి
బీలు : క్రికెట్ చూడడం, ఆడడం, క్యారమ్స్ ఆడడం, ఫ్రెండ్స్‌తో ాట్లాడడం.
ర్తి చిరునామా : డి.ఎస్.నిరంజన్, 10వ తరగతి, పోసలగూడెం, కేసర్, రంగారెడ్డి.

ఎద్దు పాలు!

నిండు సభలో కొలువు తీరారు అక్బరు చక్రవర్తి. ఆ సమయంలో ఆయనకు అనుకోకుండా ఓ కోరిక కలిగింది. వెంటనే బీర్బల్‌వైపు చూచి 'బీర్బల్! నాకు ఎద్దు పాలు కావాలి. రేపు తీసుకురా' అన్నాడు. దానికి బీర్బల్ 'జహాపనా! ఎద్దు పాలు ఆవుపాలంత సులభంగా దొరకవు. అందుకు నాలుగైదు రోజుల గడువు కావాలి' అన్నాడు.

అక్బరు నివసించే రాజభవనానికి పక్కగా యమునానది ప్రవహిస్తుంటుంది. ఆయన ప్రతిరోజూ సాయంత్రం ఒక అరగంట నదీతీరాన వ్యాహ్యాళి చేస్తుంటారు. ఈ సంఘటన జరిగిన తర్వాత ఓసారి ఒక మహిళ అక్కడ బట్టలు ఉతుకుతూ కనిపించింది. ఆమె ఒంటినిండా నగలున్నాయి. ధనికురాలిలాగా కనిపిస్తోంది. వెంటనే ఆమె దగ్గరకు వెళ్లి 'నువ్వు చూస్తే బాగా ధనిక కుటుంబపు అమ్మాయివిలాగా వున్నావు. నీవు బట్టలుతుకుతున్నావేంటి. ఒక దాసీని పెట్టుకోవచ్చుగా! అందుకు మీ అత్తమామలు, భర్త అంగీకరించరా?' అని ప్రశ్నించాడు.

అక్బర్-బీర్బల్ కథలు



ఆమె దానికి సమాధానంగా 'ప్రభూ! మా అత్తమామలు, భర్త చాలా మంచివారు. దాసీలుకూడా వున్నారు. కానీ నా భర్త ఇవాళ ప్రసవించాడు. అందరూ ఆ హడావిడిలో వున్నారు. అందుకే ఆ బట్టలు ఉతకడానికి నేను వచ్చాను' అని చెప్పింది.

అక్బరుకు ఆశ్చర్యంవేసి 'మగవాడు ప్రసవించడమేమిటి?' అన్నాడు పెద్దగానే.

ఆమె నవ్వుతూ...'కాలం మారిపోయింది జహాపనా. ఇప్పుడు ఎద్దులు పాలు ఇస్తున్నాయి. మగవాళ్లు ప్రసవిస్తున్నారు' అంది.

అప్పుడు బీర్బల్‌ను ఎద్దుపాలు తెమ్మని చెప్పిన విషయం గుర్తుకొచ్చింది. తన ప్రశ్నకు సరైన రీతిలో సమాధానం చెప్పించిన బీర్బల్‌ను ఘనంగా సత్కరించాడు అక్బర్.

భౌతికశాస్త్రంలో నోబెల్ గ్రహీత

నోబెల్ బహుమతి పొందిన భారతీయులలో సర్ సివి. రామన్ ఒకరు. ఈయన 1930లో భౌతికశాస్త్రంలో ఈ బహుమతి అందుకున్నారు. 1928లో ఆయన చేసిన 'రామన్ ఎఫెక్ట్' అనే ప్రయోగానికి ఈ పురస్కారం లభించింది.

పదాల పదనిసలు

ఒక్క అక్షరం కలపండి

?	థ
	ల
	నుమ
	లకలం
	మ్మని
	రివేపాకు

గతవారం జవాబులు

ట	పా
	వర్
	క్కరి
	మోటా
	న్ను
	ప్

✻ రుక్మిణి

డ్వాక్రా మహిళకో టోక్రా

"మీరంతా తిరగబడాలె... మీరు చేతులుగాని ముడుసుకుని కూకుంటే లాభం లేదు. అసలు మన శ్రీ వీరాంజనేయస్వామి గారికి వారి ప్రతాపం... బలం దెబ్బా... ఏందో వారికే తెలవనట్లు... మరి మీ తడాఖా... తెంపరితనం ఏంతో ఒకరు ఊదర బెట్టి ఎగబెట్టిందాకా మీకే తెలవడం లేదు. అందుకే మీరు స్వాతంత్ర్యం పొందాలె... చైతన్యంతో తిరగబడి ఎగబడాలె... ధైర్యం మీసొత్తు. మిమ్మల్ని ఎదిరించి ఎవడూ నిలబడలేదు." చంద్రబాబుగారు చాలా గంభీరంగా... గుంభనంగా చెబుతున్నారు. హాల్లో కుదురుగా కూకుని వింటున్న 'డ్వాక్రా' సంఘాల సభ్యులు చెవులు దొప్పల్లా విస్తరించి వింటున్నారు. అంతలో కనకమ్మకు హఠాత్తుగా ఓ అనుమానం పొడుచుకువచ్చింది.



"అద్సరె సారూ... వేం ఎవురిమీద తిర్గబడాలె... కల్తి యిత్తనాలు అమ్మెటోండ్ల మీదనా...పనికి ఆహార పతకంల నానా దొంగలెక్కలు రాసి బియ్యం మేసినోళ్ళమీదనా... కరంటు బిల్లు కట్టకపోతే కర్రలందుకుని మీదపడిపోయే కరంటోల్ల మీదనా...

చంద్రబాబుగారు రెండు గుటకలేశారు.

"అదే... మీలో చైతన్యం బాగా ఎక్కువైపోయింది - నాకు తెలుసు... కూకో... కూకో" ముందు నేను చెప్పేది విను - మీ గ్రామాల్ని మీరే రక్షించుకోవాలె! మీ గ్రామంలో పోరంబోకులు అల్లరి చేస్తే మీరే శిక్షించాలె! మీ ఆస్తిపాస్తుల్ని, మీ నాయకుల్ని మీరే కాపాడుకోవాలె!" అట్లా సాగిపోతుంటే మరో డ్వాక్రా మహిళకు 'నాయకులను రక్షించుకోవాలె' అన్న విషయం మీద పెద్ద ధర్మసందేహం వచ్చి పడింది - నాయకులంటే ఎవరు ? సర్పంచూ... యంపిటీసీలా.... యమ్మెల్లేలా... వాండ్లకు గన్‌మెన్‌లు... తుపాకులు వుండనె వుండె.. ఇదేదో తలతిరుగుడు యవ్వారం... ఏదో చెప్తున్నడు... వింటేపోలా... ఇన్ని దినాల నుండి బర్రెలు... లోన్లు... సెల్‌ఫోన్లు... ఇస్తనంటుండు... ఈసారికి ఏం ఇస్తనంటడో ఇంకా తేలకపాయె! అని గుబులు పడింది.

"మీకోసమే ప్రత్యేకంగా బ్యాంకులు ఏర్పాటు చేయబడతాయని తెలియజేసుకుంటున్నాను... ఆ బ్యాంకు నుండే మీరు ఎంత డబ్బు కావాలంటే అంత డబ్బు పొందవచ్చు... మీ కాళ్ళ మీద మీరు నిలబడతారని నాకు తెలుసు... అయితే ఆ బ్యాంకుల్నీ... గ్రామాల్నీ కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే"!

"బ్యాంకులకు కాపలాలు కాయాల్నా ఏంది? చాలా బ్యాంకులు వాటంతటవే దివాళా తీసినట్లు చేసి తలుపులు మూసిపారేసుకుంటున్నాయి గదా... మరింక బయట నుండి బ్యాంకుల్ని దోచుకునే దెవరటా?" లక్ష్మి సూటిగా అడిగేసరికి బాబుగారు మందహాసం చేశారు. "తీవ్రవాదులు... నక్సలైట్లు.... అసలు మనం ఇంకా స్వర్ణాంధ్రను సాధించలేకపోవడానికి మొట్టమొదటి కారణం వీళ్ళే! మన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే నానా గడబిడలు సృష్టిస్తున్నారు. కిడ్నాపులు చేస్తున్నారు... బాంబులు పేలుస్తున్నారు.. ఎవర్నిబడితే వాండ్లని నిర్దాక్షిణ్యంగా చంపిపారేస్తున్నారు... వాండ్లని ఎదుర్కోవాలె... మీ గ్రామాల్లోకి రానీయొద్దు... వాళ్ళుగాని వస్తే మీరు కొంగుబిగించి ఎదుర్కొని వీరోచితంగా వెనక్కు పంపాలె! వాండ్లకు తగిన గుణపాఠం నేర్పాలె... మన రాష్ట్రం అభివృద్ధి అంతా మీ చేతుల్లోనే వుంది. ప్రపంచంలో మన రాష్ట్రం ముందుకు దూసుకుపోవాలంటే ఆ బాధ్యతంతా మీదే.....

డాక్రా మహిళలు కాసేపు గుసగుసలాడారు... అవి పూర్తయ్యే సరికి వాళ్ళలో కొంత ఆవేశం... మరికొన్ని అనుమానాలు కూడా వచ్చి పడ్డాయి...

"ఎట్లాసారూ... మరివాండ్ల దగ్గర బందూకులు... బాంబులు గవీ వుంటయి గద... మేం 'గయ్యిగయ్యి'మని అరవంగానే సరిపోద్దా... వాళ్ళూరుకుంటారా?" అని ఓ మహిళ బిక్కుబిక్కుమంటూ అడిగేసింది.

"అందుకే మీ అందరికీ అధునాతనమైన ఆయుధ పోరాటం... వివిధ రకాల తుపాకులు కాల్చడం... సూటిగా గురిపెట్టడం... కవాతులు... కేకలు... ఇట్లాంటి ట్రయినింగులన్నీ చేయిస్తాం! దీంతో ఎలాంటి సమస్యనైనా మీరు ఎదుర్కోవచ్చు...

"అంటే మీ అందరికీ బందూకులిస్తరా!" లక్ష్మి అమాయకంగా అడిగింది.

"ముందు మీ కవాతు కానీయండి... ఎక్కడ దౌర్జన్యాలు జరిగినా మీరు ముందుండాలి దొంగతనాలు... దోపిడీలు జరిగితే మీరే రిస్కు తీసుకోవాలి...

డాక్రా మహిళలంతా కళవెల పడ్డారు... గుంపులు గుంపులు చేరి తీవ్రంగా చర్చల్లోకి దిగిపోయారు.

"ఇంకేం... అన్యాయం ఎవుడు చేస్తే వాడ్ని 'ధా'మ్మనిపిస్తే సరిపాయె! అందులో మనం గవర్మెంటు మహిళ్ళమాయె! అందులోనూ గటు పోలీసులు కూడా ఎవడ్నిబడితే వాడ్ని 'ధామ్మ'నిపిస్తే వాండ్లకేం శిక్షలేయటం లేదుగద! కానియ్.... గదయితే చాలా బాగుంది.

"గా కల్తీ విత్తనాల గింజలమ్మినోడి పని ముందు పట్టాలె... రైతుల డబ్బులు దోసకతింటుండ్రు...

బాబుగారు మళ్ళీ మైకందుకున్నారు... "గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం ముందుకుపోతుంది. గ్రామాలు ప్రశాంతంగా వుండాలె... తీవ్రవాదులకు నచ్చచెప్పండి... వాండ్లకు చాటుగా అన్నాలు గిన్నాలు పెట్టుడు బందు చెయ్యాలె! వాండ్ల మనసుమార్చి... గతంలో మాదిరి మళ్ళా మా పార్టీనే గెలిపించి రాష్ట్రాన్ని ముందుకు తోయాలె... మీదే బాధ్యత..

"మరిగింతమంది పోలీసులు... మంత్రులు...వీళ్ళంతా ఏం చేస్తన్నారు? వాండ్లకు చేతగాదా? జీతాలు భత్యాలు తీసుకోవటం లేదా? కార్లలో తిరగటం లేదా? మేమే దొరికినమా?" లక్ష్మి కొంగుబిగించి అంది.

"నువ్ చాలా ఎక్కువగా మాట్లాడుతున్నావ్! నేను రోజుకు 18 గంటలు మీ కోసం పని చేస్తున్నాను.. నిరంతరం మీ అభివృద్ధి గురించే నా ఆలోచన... మీ వూర్ని... మీ 'పార్టీ'ని మీరే రక్షించుకోకబోతే ఎట్లా...?"

"గిట్లయితే సరె! మా గ్రామాల్ని మేమే అభివృద్ధి చేసుకుంటాం. 'పోయినసారి ఎలక్షన్లలో ఇల్లిల్లు తిరిగి... ఏమేం చేసి పెడతమని వాగ్దానాలు చేసిండ్రో వాళ్ళ పని పడతాం...! హెలికాప్టర్లెక్కి వేళ్ళు చూపించినట్లుగాదు... బ్రాందిషాపులు వద్దో అంటే గల్లి గల్లీకి పెట్టినోళ్ళ పని పడతం.... నీళ్లో అని మేం అరుస్తుంటే ఒక్క కాలువైన తీయలేదాయె - వాళ్ళ నడుగుతాం! రేషన్‌కార్డులు గుంజుకునిరి. గ్యాసుధరలు పెంచినారాయె... వీళ్ళ పని ముందు పడతాం... ఆసుపత్రుల తుమ్మినా, దగ్గినా యూజర్ ఛార్జీలాయె... ఎక్కడ చూసినా అంతా ప్రైవేటు... ప్రైవేటు.. కంట్రాక్టుద్యోగాలు... హవ్వ.. అంతా ప్రపంచ బ్యాంకు అప్పులేనాయె... అరవైవేలకోట్లు... కూటికి గుడ్డకు రాకపాయె.. గివన్ని ఎవడు తీసుకొన్నాడు... వాళ్ళపని పట్టకుండా వదిలిపెడతమా..."

బాబుగారు సహనం కోల్పోయారు... "ఎవరయ్యా అక్కడ.... ఈవిడ డాక్రా మహిళ కాదు... రాజకీయం చేయడానికొచ్చింది - అసలు లోపలికి ఎవరు రానిచ్చారు - రౌడీమేళం... ముందావిడ్ని బయటకు పంపండి!" బాబుగారు కేకలేస్తూనే కండ్లు మిటకరించాడు... ఆవిడ ఒక్కర్తే కాదు. హాలులో ఒక్క డ్వాక్రా మహిళ కూడా మిగలకుండా అంతా ఎపుడో బయటకు పడినారాయే! ◆

స్టార్ హోటల్!

రోటీ కపడా ఔర్ మకాన్ అన్నారు!

కూడూ గుడ్డా నీడా అని తెలుగులో చెప్పుకోవచ్చు!

మనిషికి ఈ మూడూ ముఖ్యమైన అవసరాలు! ఈ అవసరాలు అందుబాటులో వుంటే - ఆ బతుక్కి ఢోకా వుండదు! హాయిగా నిశ్చింతగా బతికేయవచ్చు. ఈ మూడిట్లో ఏది కరువైనా ఆ బతుకు సాఫీగా సాగదు. కష్టాల బతుగ్గా మారిపోతుంది! ఈ మూడింట్లోనూ అతి ముఖ్యమైనది తిండి! ప్రాణావసరం! అందుకే - అవసరాల లిస్టులో తిండికి అగ్రస్థానమిచ్చి గౌరవించేరు. తిండి వదిలేసి మిగతా రెండు అంశాలతో సర్దుకుపొమ్మంటే - జీవుడు తట్టుకోలేడు! గిజగిజలాడిపోతాడు! తన్నుకు ఛస్తాడు! తిండికి తిలోదకాలిచ్చి - చమ్కీదుస్తులు కట్టుకుని ఇంద్రభవనంలో వుండమంటే - మెదడు లేని మనిషి మురిసిపోతాడో ఏమోగాని - మామూలు మనిషి నన్ను చంపొద్దని వేడుకుంటాడు!

తిండిలో కూడా రకాలున్నాయి. గంజి తాగి కడుపు నింపుకుంటే హీనమైన తిండి అంటారు. పచ్చడి మెతుకుల్తో సరిపెట్టుకుంటే దీనమైన తిండి అంటారు. కూర కూడా వుంటే ఒక మోస్తరు తిండి అంటారు. ఈ మూడు రకాల తిళ్ళకే దేశంలో గిరాకీ ఎక్కువ! ఎవరో కొందరు అదృష్టవంతులు మాత్రమే డాబుసరి తిళ్ళు తింటారు. వాళ్ళకి ఇంటా బయటా ఆ టైపు తిళ్ళే దొరుకుతుంటాయి. వాళ్ళు పొరుగూరు వెళ్ళినప్పుడు తమ తిండి కోసం చుక్కల హోటళ్ళను మాత్రమే వెతుక్కుంటారు. సగటు మనిషి అక్కడ చెయ్యి కడుక్కుంటే - నెల జీతం బిల్లుగా కట్టవలసి వస్తుంది! స్టారు హోటళ్ళలో తిండి విషయం ఎట్లా అఘోరించినా - అక్కడ వాతావరణం గొప్ప డాబుసరిగా వుంటుంది! డబ్బు విషయం గాలికి వదిలేస్తే - అక్కడి సౌకర్యాలు మనసును పరవశింప చేస్తాయి. ఇవన్నీ అట్లా వుంచండి. ఆ హోటల్లో విడిది చేసిన మనిషికి హోదా పెరుగుతుంది. ఆ మనిషి పట్ల భయభక్తులు పెరుగుతాయి!

అక్కడ భోంచేసే వాళ్ళకీ, అక్కడ విడిది చేసే వాళ్ళకీ రుచికరమైన తిండికంటే - తమ పట్ల ఇతరులకున్న భయభక్తులకే ఓటు వేస్తారు గనక - ఆ హోటళ్ళల్లో చెయ్యి కడుక్కుని తమ బరువుకి తూకం వేసుకుంటారు! ఆ జాతి హోటలు వాళ్ళు కూడా తమ కస్టమర్లకు ఉత్తుత్తి తూకం మెషిన్లతో వాళ్ళ బరువును రెండింతలు పెంచుతారు. జేబులు కొట్టే మనిషని తెలిసినా - ఆ మనిషి తమ హోటల్లో అడుగు పెడితే - జేబుల మాట మరిచిపోయి - అతడ్ని ప్రిన్స్ మాదిరి గౌరవిస్తారు! పొరపాటున కూడా జేబు అనే మాట రాకుండా జాగ్రత్త పడతారు. ఈ నటన తాలూకు ఫీజు కూడా బిల్లులో వేసి సదరు బిల్లును బరువుగా తయారు చేస్తారు!

అద్దాల తలుపు తీసి మూసేందుకు ప్రత్యేకించి ఒక వ్యక్తి చక్కటి యూనిఫాంలో వుంటాడు. ఎవరు వస్తున్నా ఎవరు వెళ్ళిపోతున్నా - ఛాతీమీద చేయివేసుకుని ఎంతో వినయంగా వందనం చేస్తాడు. హోటల్‌కి వచ్చిన మనిషి తన పక్కింటి వాడైనా తెలీనట్టు నటిస్తాడు. అతడ్ని సాక్షాత్తు గవర్నరు హోదాలో వుంచి - అతనికి ఆపాటి భ్రమ కలిగించి సంతోషపెడతాడు! హోటల్లో అడుగు పెట్టిన కస్టమర్లకు ఇంగ్లీషువచ్చో రాదో - హోటల్ సిబ్బంది పట్టించుకోరు! కస్టమర్లను ఇంగ్లీషు భాషలోనే పలకరించి వాళ్ళను దొరబాబుల్ని చేస్తారు. అప్పుడు ఆ స్థితిలో కస్టమర్ల ఛాతీకొలత రెండు మూడు అంగుళాలు ఆటోమేటిగ్గా పెరిగిపోతుంది. బిల్లు ఎంతైనా ఫర్లేదనే ధీమా కలుగుతుంది. చిత్తమొచ్చినట్టు భారీ ఎత్తున ఆర్డర్లు ఇస్తారు!

సామాన్యుడి ఆర్థిక పరిస్థితి స్టారు హోటల్లో అడుగుపెట్టేందుకు అనుకూలించదు. ధైర్యం చేసి అడుగు పెడితే అక్కడి వైభవానికి, తనకి జరిగే మర్యాదలకు మతిపోతుంది. ఏమి తింటున్నాడో తెలీదు. దాని రుచి ఎట్లావుందో పట్టించుకోడు. ఖర్చు ఎంత అవుతుందో అంచనావేసుకోడానికి సిగ్గుపడతాడు. అంచేత అతను రెచ్చిపోయే కొద్దీ బిల్లు కూడా రెచ్చిపోతూనే వుంటుంది. ఆ ఖర్చుతో నెలరోజుల పాటు ఇంటి ఖర్చును లాగించవచ్చనే లెక్కని బిల్లు చూసి కూడా తెలుసుకోలేడు. రుచి విషయం సరేసరి! నిజానికి ఇంటి భోజనం పచ్చడి మెతుకుల్తో ముగించినా ఎంతో తృప్తిగా వుంటుంది. ఖర్చు తక్కువ. రుచి ఎక్కువ. స్టారు హోటళ్ళలో పచ్చడి పచ్చడిలాగా వుండదు. బిల్లు మాత్రం మనిషిని పచ్చడి చేస్తుంది!

స్టారు హోటల్ గురించి అధిక ప్రసంగం చేస్తున్నానని అపార్థం చేసుకోవద్దు. మధ్యతరగతి మనుషులం. తాగుతున్నది గంజి నీళ్ళయినా - వెండిగ్లాసులో పోసుకుని ఊదుకుతాగే తత్త్వం. ఉత్త డాబుసరిమేళం. మధ్యతరగతి మగమారాజులకు మతిస్థిమితం తక్కువ. అర్జంటుగా ఎదిగిపోవాలనే కోరిక గట్టిగా వుంటుంది. ఎదిగేందుకు అవకాశం రాదు. బిర్లా గారింటో పుట్టవలసిన ఛాన్సు తప్పి తల్లితండ్రుల పుణ్యమాని మిడిల్ క్లాసులో పుట్టేనని వర్రీ అవుతుంటారు. ఏడాదికో రోజైనా బిర్లా టైపులో బతకాలని కోరుకుంటారు. అందుకు స్టార్ హోటల్లో విడిది బాగా సూటవుతుందని భావిస్తారు. ఆ మాట చెబితే నవ్విపోతారని అట్నుంచి నరుక్కొస్తారు. జీతం పుచ్చుకున్న రోజున కావాలని ఇంటో చిందులు వేస్తారు!

ఇది ఇల్లు కాదంటారు. ఇక్కడ సుఖం లేదంటారు. బతుకుమీద రోత కలుగుతోందంటారు. భవబంధాలు తెంచుకుని సన్యాసం స్వీకరించడమొక్కటే తక్షణ కర్తవ్యమని ప్రకటిస్తారు. ఇదుగో వెళ్ళిపోతున్నానని చెప్పి ఆటో ఎక్కుతారు. ఎక్కడికి వెళ్ళాల్సిందీ ఆటోమనిషికి దార్లో చెబుతారు. స్టారు హోటల్ దగ్గిర ఆటో ఆగుతుంది. ఆటోఛార్జీ ఇరవై అవుతుంది. ఆటోమనిషి చేతికి పాతికరూపాయలిస్తాడు. స్టార్ లక్షణం ఆటో ఛార్జీ ఇవ్వడంలోనే తెలుస్తుంది. స్టార్ హోటల్లో విడిది మొదటిరోజు గడవకుండానే - హోటల్ బిల్లు మాడు పగలకొడుతుంది. చిరకాల కోరిక లిఫ్టు ఎక్కి దిగడంతో చితికిపోతుంది. స్టార్‌హోటల్ కంటే సొంతపాత పెంకుటిల్లే బెటరని జ్ఞానోదయమవుతుంది. సీతా తొందర పడ్డానని కన్నీళ్ళు పెట్టుకుంటాడు. ఈ జన్మకి స్టార్ హోటల్లో అడుగు పెట్టనని ఒట్టేసుకుంటాడు. అది ఏప్రిల్ ఒకటోతేదీ గనక - ఆ ఒట్టు ఫూల్స్‌డేకి సమర్పయామి అవుతుంది! ఇంతకంటే ఏం చెప్పను? ◆



అపూర్వ శిల్ప సౌందర్యానికి, భారతీయ శిల్పకళకు, చిత్రకళా నైపుణ్యానికి సజీవ సాక్షి లేపాక్షి. అద్భుత శిల్పా కళా సంపదను తనలో ఇముడ్చుకున్న లేపాక్షి ప్రపంచ పర్యాటక పటంలో ఒక స్థానాన్ని సంపాదించుకుంది. 108 శైవ క్షేత్రాలలో లేపాక్షి ఒకటని, "లేపాక్ష్యాం పాప నాశనం" అని స్కంధపురాణంలో చెప్పబడింది. విజయనగర రాజులు నిర్మించిన ఆలయాలలో లేపాక్షి ఒకటి. ఈ ఆలయం లోపల దుర్గ, పాపనాశేశ్వర, వీరభద్రాలయాలు ఉన్నాయి.

సజీవ శిల్పాలకు సాక్షి లేపాక్షి

అనంతపురం జిల్లా హిందూపురం పట్టణానికి 14 కి.మీ.దూరంలో లేపాక్షి ఉంది. ఈ గ్రామానికి దక్షిణాన గల "కుర్మశైలము" అనే పర్వతం మీద లేపాక్షి ఆలయాన్ని నిర్మించారు. క్రీ.శ. 1532-42 మధ్య కాలంలో ఈ దేవాలయాన్ని నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. విజయనగర సామ్రాజ్యాధీశుడైన అచ్యుత దేవరాయల ప్రతినిధిగా, పెనుగొండ దుర్గంలో కోశాధికారిగా ఉన్న "విరుపణ్ణ" ఈ దేవాలయాన్ని నిర్మించాడు. తన అనుమతి లేకుండా రాజధనాన్ని దుర్వినియోగం చేసి దేవాలయాన్ని నిర్మించాడని ఆగ్రహించి, విరుపణ్ణ కళ్ళను పీకివేసి తన వద్దకు తీసుకురమ్మని ఆజ్ఞాపించాడు. ఇది తెలుసుకున్న విరుపణ్ణ స్వయంగా తన కళ్ళను పీకి వేసుకొని దేవాలయంలోని గోడకు విసిరి వేశాడు. విరుపణ్ణ అంధుడై రాజు అధికారానికి బలికావడంతో ఆదేవాలయంలోని కొన్ని భాగాలు అర్ధాంతరంగా ఆగిపోయినట్లు చరిత్రకారులు చెబుతారు.

ఈ దేవాలయంలో శిల్పకళకు కొదువ లేదు. దుర్గ, గణపతి, వీరభద్రుడు, క్షేత్రపాలుడు, నాట్యకత్తెల భంగిమలు, అద్భుతంగా మలిచారు. ఆలయ ద్వారంలో చెక్కిన లతలు సహజ సుందరంగా ఉన్నాయి. ఇక్కడున్న నాట్యమండపం చూపరులను అడుగు ముందుకు వేయనీయదు. ఈ మండపాన్ని 70 స్థంభాలతో శిల్ప కళాఖండాలతో, తైల వర్ణ చిత్రాలతో అద్భుతంగా నిర్మించారు. భిక్షాటన మూర్తి, నారద, తుంబుర, రంభ, నటరాజు మొదలైన శిల్పాలు కనువిందు చేస్తాయి. తుంబురుడు వీణ, బ్రహ్మ మద్దెల, సూర్యుడు నాదస్వరం వాయిస్తుండగా, రంభనృత్య ప్రదర్శన చేస్తున్నట్లు చెక్కిన శిల్పాలు అద్భుతం, అమోఘం. మండపం పైభాగాన మధ్యలో తల క్రిందులుగా చెక్కిన ఒక పెద్ద పద్మం వర్ణనాతీతం. హంపి తర్వాత అంతటి శిల్పాకళా సంపదను ఇక్కడ చూడవచ్చు. ఇది విజయనగర రాజుల కళాభిరుచికి అద్దం పడుతుంది. నాట్య మండపానికి వెనుక భాగాన గల ముఖమండపం పై భాగాన శివలీలలు, భక్తసిరియాళ, భక్తకన్నప్ప, పాండవ వనవాసం, దక్షయజ్ఞం, గిరిజా కళ్యాణం, కిరాతార్జునీయం, సాలెపురుగు, ఏనుగు, పాము భక్తి కథ (కాళహస్తి కథ) ను తెలిపే శిల్పాలు మనసును దోస్తాయి. పాంచాల జాతి పురుషుడు, పద్మినీ జాతి స్త్రీ శిల్పాలు ఆనాటి శిల్పుల కళానైపుణ్యానికి నిదర్శనం. ఆలయం వెనుక వైపు నైరుతి దిశన కళ్యాణ మంటపం ఉంది. ఇది అసంపూర్ణంగా నిలిచిపోయింది. ఇక్కడ ఉన్న 41స్థంభాలు అపూర్వ శిల్ప సంపదకు నిలయం. ఇక్కడున్న లతా మండపంలో స్తంభాలపై 141 డిజైన్లు చెక్కబడ్డాయి. ఈ డిజైన్లను నేత కార్మికులు ధర్మవరం పట్టు చీరలకు వాడు కొనడంతో ఆ చీరలు దేశంలో ప్రసిద్ధి గాంచాయి. లేపాక్షి డిజైన్లుగా ఒక స్థానాన్ని సంపాదించాయి.

ఈ ఆలయ నిర్మాణానికి శిల్పులను విరుపణ్ణ ఆంధ్ర, కర్ణాటక, ద్రావిడ ప్రాంతాల నుంచి పిలిపించి శిల్పాలను చెక్కించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఈ శిల్పుల కోసం వంటశాలను ఆలయంలోనే ఏర్పాటు చేశారు. విజయనగరంలోని పురుషోత్తమపతి అనే శిల్పికి ఆలయశిల్పాల బాధ్యతను అప్పగించారు.

వేలాడే స్తంభం

ఇది ఆనాటి శిల్పుల కళా నైపుణ్యానికి మచ్చుతునక. ప్రధాన ఆలయంలో ఉన్న రాతి స్థభం ఏమాత్రం నేలకు తాకకుండా నిలబడి ఉంది. దీని అడుగు భాగంలో ఒక పేపర్‌ను కానీ, జేబు రుమాలును గానీ ఉంచి ఇటునుంచి అటు, అటు నుంచి ఇటు సునాయాసంగా తీసుకోవచ్చు. ఇది ప్రతి ఒక్కరిని ఆశ్చర్య చకితుల్ని చేస్తోంది. ఒక బ్రిటీష్ ఇంజనీర్ దీన్ని పరిశోధించాలని బలవంతంగా కదిలింప జేశాడు. దానితో మంటపం ఒక కుదుపునకు గురై చీలికలొచ్చింది. అంతటితో అతను తన ప్రయత్నాన్ని మానివేశారు.

ఏకశిలానంది

లేపాక్షి దేవాలయానికి తూర్పు దిశన బయలు ప్రదేశంలో ఒకే రాతితో చెక్కిన నంది లేచి వస్తోందేమో అనిపిస్తుంది. మెడలో మువ్వలు, గంటలతో సుందరంగా ఉంది. దీనిని ప్రపంచంలోనే అతిపెద్ద నందిగా చెపుతారు. 18 అడుగుల ఎత్తు, 30 అడుగుల చుట్టు కొలత ఉంది. ఈ నంది సజీవ శిల్పకలకు అద్దం పడుతోంది. "లేపాక్షి బసవయ్య లేచి రావయ్య" అని అడివి బాపిరాజుచే కీర్తించబడింది.

నాగలింగం

ప్రధాన ఆలయం వెనుక భాగాన వంటశాలకు ఎదురుగా ఈ నాగలింగం ఉంది. ఏడు సరస్సులు గల సర్పం పడగ నీడలో లింగం ప్రతిష్టించబడింది. మధ్యాహ్న భోజనానికి వచ్చిన శిల్పులకు వారి తల్లి వంట పూర్తి కావడానికి కొంత సమయం పడుతుందని చెప్పగా ఆ కొద్ది సమయంలోనే అక్కడున్న రాతిలో ఈ సర్పాన్ని చెక్కి తమ సమయం వృథా కాకుండా చేశారు. వంట పూర్తి చేసుకొని వచ్చిన తల్లి ఇది చూసి ఆశ్చర్యపోయిందట. దాంతో శిల్పానికి దృష్టి దోషం తగిలి పడగలో చీలిక వచ్చిందని చరిత్రకారులు చెబుతారు.

ఆపేరెలా వచ్చింది:

లేపాక్షికి ఆపేరు ఎలా వచ్చిందనడానికి ఒక కథ ఉంది. సీతను అపహరించుకు వెళ్తున్న రావణుని జటాయువు అడ్డుకొనగా రావణుడు తన కత్తితో దాని రెక్కలు నరికివేశాడు. సీతాన్వేషణలో ఉన్న రాముడు 'లేపక్షి లేపక్షి' అని పిలువగా అది కాలక్రమేణా "లేపాక్షి" గా మారిపోయింది.

దీనిని ప్రపంచ పర్యాటక క్షేత్రంగా మారుస్తానన్న మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ కలలు కలలు గానే మిగిలి పోయాయి. అందు కోసం వేసిన "మాస్టర్ ప్లాన్" కాగితాలకే పరిమితమైంది. ◆

✻ ఎం.కె.రాంప్రసాద్

అథ్లెటిక్స్ ఆశాకిరణం బాబ్

కోచ్ డెన్నిస్ డోల్‌తో బాబ్

ఏథెన్స్‌లో వచ్చే సంవత్సరం ఒలింపిక్స్ క్రీడలు జరగనున్నాయి. ఈ పోటీల్లో భారత్ అథ్లెటిక్స్‌లో పతకం అవకాశాలు ఎలా ఉన్నా అందరి దృష్టి హైజంపర్ బాబ్ అలాయ్‌సియస్‌పైనే ఉంది. ఏథెన్స్‌లో పతకంపై ఆశలు పెట్టుకున్న బాబ్ దానికోసం సమాయత్తమవుతోంది. గత ఏడాది జరిగిన బుసాన్ ఆసియాడ్‌లో ఆమె 1.88 మీటర్ల ఎత్తు దూకి రజత పతకం కైవసం చేసుకుంది. అంతకుముందు మాంఛెస్టర్‌లో జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకాన్ని తృటిలో కోల్పోయింది. ఆసియాడ్‌లో రజత పతకం గెలుచుకోవడం ద్వారా తమిళనాడుకు చెందిన 27 ఏళ్ల ఈ మహిళా అథ్లెట్ అంతర్జాతీయ పోటీల్లో పతకంపై భారత్ ఆశలు చిగురింపజేసింది. ఎం.ఎ.లో సోషియాలజీ చేసిన అలాయ్‌సియస్ ఈ ఏడాది టోర్నమెంట్లతో పూర్తిగా బిజీ కానుంది. ఆసియా మీట్స్, ప్రపంచ ఛాంపియన్‌షిప్, ఆఫ్రో-ఆసియా గేమ్స్‌లో ఆమె ప్రతిభ కనబర్చాల్సి ఉంది. వచ్చే ఏడు ఏథెన్స్ ఒలింపిక్స్ ఉండనే ఉన్నాయి. రానున్న టోర్నమెంట్ల కోసం ఆమె పెద్ద ఎత్తున సమాయత్తమవుతోంది. ప్రస్తుతం ఆమె ఇంగ్లండ్‌లో డెన్నిస్ డోల్ వద్ద కోచింగ్ తీసుకుంటోంది. ఇంగ్లండ్‌లో ఆమె ఇప్పటికే కొన్ని పోటీల్లో పాల్గొంది. రెండు పోటీల్లో గెలుపొంది, మరో రెండింటిలో రెండో స్థానంలో నిలబడింది. ఆమె ఇంతకుముందు 1.90 మీటర్ల ఎత్తు దూకి భారత జాతీయ ఛాంపియన్‌గా అవతరించింది. ప్రపంచ, ఒలింపిక్స్ పోటీల్లో పాల్గొనాలంటే ఆమె 1.92 లేదా 1.95 మీటర్ల ఎత్తు దూకాల్సి ఉంటుంది. ఇటీవల ఒక వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తన మనోభావాలను, పోటీలకు సన్నద్ధం అవుతున్న విధానాన్ని వివరించింది.

ఇంగ్లండ్‌లో శిక్షణ పొందాలని ఎందుకు నిర్ణయించుకున్నారు?

స్పోర్ట్స్ సైన్స్‌లో డిగ్రీ తీసుకోవాలనేది నా కోరిక. ఇంగ్లండ్‌లోని ష్ర్యూస్‌బరీలో గల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ నాకీ అవకాశం కల్పించింది. నేను ఇంగ్లండ్ వెళ్లడానికి ఇదే ముఖ్య కారణం. ఈ కోర్స్ సెప్టెంబర్‌లో ప్రారంభమవుతుంది. అందువల్ల నేను ఇంగ్లండ్‌లో మరో నాలుగు సంవత్సరాల పాటు ఉంటాను.

రష్యా, ఫిన్లాండ్‌లలో కూడా శిక్షణ పొందారు కదా!

ఫిన్లాండ్‌లో నా శిక్షణ విజయవంతంగా ముగిసింది. రష్యాలో కూడా ఏడాదిన్నర పాటు శిక్షణ పొందాను. ఎవ్‌గెనీ జగారుల్కా నాకు శిక్షణ ఇచ్చారు. హైజంప్‌లో మంచి నిపుణులైన ఆయన ఇప్పటికీ అనేక మంది అంతర్జాతీయ ప్రముఖ అథ్లెట్లకు శిక్షణ ఇస్తున్నారు. ఆయన దగ్గర శిక్షణ పొందిన వారిలో కనీసం ఒక్కరైనా ఏథెన్స్ ఒలింపిక్స్‌లో పతకం సాధిస్తారనే నమ్మకం నాకుంది. ఒలింపిక్ ఛాంపియన్ యెలీనా యెలీసీనాకు ఆయనే శిక్షణ ఇచ్చారు. ఆయన 35 ఏళ్ల నుండి హైజంప్‌లో శిక్షణ ఇస్తున్నారు. ఏథెన్స్‌లో యెలీనా లేదా అన్నా చెచెర్నోవా స్వర్ణ పతకం సాధించగలరని ఆయన విశ్వసిస్తున్నారు.

మరి కోచ్‌ను ఎందుకు మార్చారు?

జగారుల్కా నా పట్ల అపరిమితమైన అభిమానం ప్రదర్శించారు. అయితే స్పోర్ట్ సైన్స్ డిగ్రీ పొందాలనే పట్టుదలతో ఇంగ్లండ్ వచ్చాను. ఇంగ్లండ్ రాకపోతే డోల్‌ను ఎంపిక చేసుకోకపోయేదాన్ని.

డోల్ దగ్గర కోచింగ్ తీసుకోవాలని ఎలా నిర్ణయించారు?

ఇంటర్నెట్‌లో ఆయన పేరు చూశాను. డోల్ పేరును మాజీ ఒలింపియన్, అమెరికా కోచ్ జో ఫాస్ట్ నాకు సూచించారు. డోల్ ఇంగ్లండ్ జాతీయ హైజంప్ కోచ్‌గా ఉన్నారు. అనేక సంవత్సరాలుగా ఫాస్ట్‌తో నాకు సంబంధాలున్నాయి. నాకోసం ఆయన వెబ్‌సైట్‌ను కూడా నెలకొల్పారు. మాంఛెస్టర్‌లో నా హైజంప్ విధానాన్ని డోల్ గమనించారు. ఫిబ్రవరి నుండి ఆయనతో మైత్రి ఉన్నప్పటికీ కోచింగ్‌లో చేరలేకపోయాను.

మీ శిక్షణ ఎలా జరుగుతోంది?

వివిధ ప్రాంతాల్లో శిక్షణ పొందుతున్నాను. వివిధ వాతావరణాల్లో, వివిధ వ్యక్తులతో శిక్షణ పొందడం చాలా ఆసక్తికరంగానూ, సవాలుగానూ ఉంది. ష్రోప్‌షైర్‌లోని జిమ్నాసియమ్‌లో రెండు రోజులు శిక్షణ పొందాను. అది చాలా ఖరీదైన జిమ్నాసియమ్. సింథటిక్ స్టేడియంలో టెల్‌ఫ్రాడ్ అథ్లెటిక్స్‌లో అక్కడ శిక్షణ పొందాను. ఆయన ఇంట్లోని హైజంప్ పిట్‌లో కూడా శిక్షణ ఇచ్చారు. నిజం చెప్పాలంటే ఇంగ్లండ్‌లో కంటే భారత్‌లోనే ఎక్కువ సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. నా టెక్నిక్‌ను మెరుగుపరచుకోవడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నాను. నా టెక్నిక్ సంతృప్తికరంగా లేదు.

డోల్ కోచింగ్ ఎలా ఉంది?

డబ్బు లేకపోవడంతో గత డిసెంబర్‌లో ప్రారంభించాల్సిన కోచింగ్‌ను ఫిబ్రవరిలో ప్రారంభించాను. కోచింగ్‌లో కూడా అనేక అవరోధాలు ఎదురయ్యాయి. చివరకు భారత అమెచ్యూర్ అథ్లెటిక్స్ సమాఖ్య కార్యదర్శి లలిత్ బానోత్, ఇతరులు నాకు తరఫున స్పోర్ట్స్ అథారిటీతో మాట్లాడి డబ్బు ఏర్పాటు చేశారు. శిక్షణ సంతృప్తికరంగా సాగుతోంది. టెక్నిక్ విషయంలో నాలో ఉన్న లోటుపాట్లను డోల్ సరిచేస్తూ మంచి ప్రోత్సాహం ఇస్తున్నారు.

ఇంగ్లండ్‌లో మీ శిక్షణకు ఎంత ఖర్చవుతుంది?

ఒక సంవత్సరం శిక్షణకు 14 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇప్పటివరకు 7.25 లక్షల రూపాయలు ఇచ్చింది. మిగిలిన మొత్తం కూడా త్వరలో ఇవ్వగలదని భావిస్తున్నాను. ఒలింపిక్స్ వరకు డోల్ దగ్గరే శిక్షణ పొందాలని భావిస్తున్నాను.

స్పోర్ట్స్ సైన్స్‌లో డిగ్రీ గురించి చెప్తారా?

ఈ డిగ్రీ కోసం ప్రయత్నిస్తున్న ఏకైక భారతీయ అథ్లెట్ నేనేననుకుంటాను. ఇది ఐదు సంవత్సరాల కోర్స్. మూడేళ్ల బిఎస్‌సి (ఆనర్స్), తరువాత రెండేళ్ల పాటు పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్స్. ఈ కోర్సుకు 15 లక్షల రూపాయల వ్యయం అవుతుంది. భారత్‌లో సైంటిఫిక్ కోచ్‌లకు కొరతగా ఉంది. ఉషకు ఒలింపిక్స్‌లో పతకం రాకపోవడానికి, షైనీ అబ్రహాం ఫైనల్‌కు చేరుకోకపోవడానికి కోచ్‌ల వైఫల్యమే కారణం అని చెప్పగలను. సైంటిఫిక్ శిక్షణా సదుపాయం అందుబాటులో లేకపోవడం వల్లనే వారి కెరీర్ దెబ్బతిన్నది. ఈ లోపాలను అధిగమించడానికి స్పోర్ట్స్‌సైన్స్‌లో డిగ్రీ ఉపకరించగలదని భావిస్తున్నాను. ◆

ఎం.ఎస్.పాషా

మార్పు

"టక్... టక్... టక్... టక్.. అంటూ తలుపును తడుతున్న శబ్దం.

కిర్రుమనే శబ్దాన్ని రానీయకుండా ఆపు చేసే ప్రయత్నం చేస్తూ..., వాళ్ళమ్మ గాయత్రి సహాయంతో తలుపుకి పెట్టిన గొళ్ళేన్ని తీసి... తలుపు పక్కనే దాక్కున్నాడు అయిదేళ్ళ బబ్లూ.

"ఏడీ...?, బబ్లూ ఏడీ...?"

ఓం..., ఇంట్లో లేడా...? హమ్మయ్య.

అయితే బబ్లూకోసం... తెచ్చిన ఫ్రూట్స్, బికీస్ మనమే తినేద్దాం. పదపద... అంటూ లోనికి వచ్చి కుర్చీలో కూర్చున్నాడు శ్రీనివాస్.

ఇంతలో... తలుపు పక్కనే దాక్కున్న వాడల్లా... మెల్లిగా... ఏ మాత్రం శబ్దం చేయకుండా, వాళ్ళ నాన్న వెనుక వైపున వచ్చి..., అకస్మాత్తుగా 'భ్వే"... అని గట్టిగా అరిచాడు బబ్లూ.

ఆ అరుపును విని తల్లిదండ్రులిద్దరూ... భయపడినట్లుగా కిందపడిపోవడం... మళ్ళీ లేచి తమ గారాల పట్టిని, హృదయానికి హత్తుకొని ముద్దులు పెట్టడం.

ఇలా... రోజూ జరుగుతున్నదే అయినా ప్రతిరోజూ ఏదో ఒక కొత్తదనంతో...' ఆ ముగ్గురు కుటుంబ సభ్యులు ఆడుకోవడం ఎంతో చూడముచ్చటగా వుండేది.

శ్రీనివాస్ ఒక ప్రయివేట్ సంస్థలో ఉద్యోగి. గాయత్రి మాత్రం ప్రభుత్వ పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్నది.

గాయత్రి ఉద్యోగం చేసేది వున్న వూర్లోనే అయినా, ఒకటిన్నర కిలోమీటర్ వరకు నడిచి వెళ్ళాల్సిందే. తన కొడుకును కూడా తనతో పాటు తీసుకుని వెళ్ళడం వల్ల అరగంట ముందుగానే బయలుదేరి వెళ్ళాల్సి వచ్చేది. సాయంత్రం కాగానే భర్తకంటే ముందుగానే ఇంటికి చేరుకునేది.

శ్రీనివాస్ మాత్రం వుండే వూరి నుండి ఆరు కిలోమీటర్ల వరకు ఆటోలో వెళ్ళి రావలసి వచ్చేది.

ప్రతిరోజూ ఇద్దరూ హడావిడిగా తమ తమ ఉద్యోగాలకు వెళ్తూ... వస్తుండే వారు.

ఆర్థికంగా ఇద్దరూ మెరుగైన జీవితాన్ని గడుపుతున్నప్పటికీ... వారు పని చేస్తున్న సంస్థల పరంగా, సమాజ పరంగా కొన్ని సమస్యల్ని ఎదుర్కోవలసి వచ్చేది.

ఒక రోజు గాయత్రి తన కొడుకును తీసుకుని స్కూలుకు బయలుదేరింది. ప్రతిరోజూ స్వల్పంగా ఎదుర్కొనే సమస్య ఆ రోజు మళ్ళీ ఎదురైంది.

"హాయ్ ఆంటీ... ప్రేమించుకుందాం... రా..."

"అరేయ్ నువ్వాగరా... కాదులే ఆంటీ...

"నిన్నే పెళ్ళాడుతా... ఏమంటావు...?"

అశ్లీల చిత్రాల ప్రభావమో లేక అశ్లీల సాహిత్య ప్రభావమో కానీ... ఈనాటి యువతరం అల్లరి మూకలుగా, రోడ్‌సైడ్ రోమియోలుగా, తయారై వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.

"అసలే స్కూలుకి టైమవుతుంటే... మధ్యలో ఈ అడ్డగాడిదలు అడ్డు తగిలారు.." అంటూ తనలో తాను మదన పడుతోంది గాయత్రి.

ఈ దృశ్యాన్ని చూస్తూ... వస్తూ పోతున్న వారు మనకెందుకులే... అనుకుని వెళ్ళిపోవడం..., అవినీతి, స్వార్థం, స్వలాభం తారా స్థాయికి పెరిగిన ఈ సమాజంలో అంత ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు.

ఎట్టకేలకు ఈవ్‌టీజర్స్‌ను దాటుకుంటూ.. ఉడికిపోతున్న తన రక్తాన్ని కంట్రోల్ చేసుకుంటూ స్కూల్‌లోకి అడుగు పెట్టింది. అక్కడి పరిస్థితి కూడా బయటి మాదిరిగానే అనిపించింది గాయత్రికి. ఎందుకంటే పదిమంది పురుషుల మధ్య తానొక్కతే బిక్కుబిక్కు మంటూ ఉద్యోగం చేయాలి మరి.

వర్కింగ్ ఉమెన్ అంటే పురుషాధిక్య సమాజంలో చులకనెక్కువే. ఆ సందర్భంలోనే ప్రతిరోజూ తాను పని చేసే సంస్థలో అనేక వేధింపులు, అవమానాలకు గురవుతూనే ఉండేది.

బయటికొస్తే ఈవ్‌టీజర్స్, ఇంట్లోకెళితే భర్త, ఉద్యోగానికి వెళితే తోటి పురుష ఉద్యోగుల వేధింపులు... వీటన్నింటి మధ్య నలిగి, నశించి పోయే వారు ఈ సమాజంలో అనేక మంది వున్నారు.

"అదృష్టం ఒక్కసారే తలుపు తట్టితే... దురదృష్టం తెరిచేంతవరకూ... తలుపు తడుతూనే వుంటుంది.." అన్నట్లు దురదృష్టం ఈ జంటకి అదృష్టం పట్టినట్లుగా పట్టింది కాబోలు.

అదే రోజు శ్రీనివాస్ కూడా తాను పని చేస్తున్న సంస్థలో... రోజూ ఎదుర్కొంటున్న సమస్యలకు తోడు పని ఒత్తిడి, శ్రమకు తగ్గ ప్రతిఫలం రాకపోవడం, అగౌరవం, కావాలని సంస్థ డైరెక్టర్ చీవాట్లు పెట్టడం... ఆ రోజు అధికమయ్యాయి.

ఇవే కాకుండా తన సిన్సియారిటీ... హార్డ్‌వర్క్..., గిట్టని వాళ్ళు... తనపై లేనిపోని కల్పితాలతో అభాండాలు వేయడం...

అంకితభావంతో తన సంస్థగానే భావించుకుని, ఎంతో నమ్మకంగా పని చేస్తున్న శ్రీనివాస్‌కు చాలా బాధ కలగడమే కాకుండా... కోపం కూడా వచ్చింది.

"ఛీ ఎందుకీ జీవితం...? చాలీచాలని

జీతాలు... ఉదయం నుండి సాయంత్రం దాకా...., ఒళ్ళంతా హూనం చేసుకోవడం..., పైగా మాటలు పడటం".. తనలో ఉన్న ఉద్రేకాన్ని ఆవేశాన్ని అక్కడున్న పేపర్లపైన ప్రయోగిస్తూ... తన కోపాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నించాడు శ్రీనివాస్.

... గాయత్రి కోపం తగ్గ ముఖం పట్టకముందే స్కూలుకి హోల్‌బెల్లయింది... దాంతో ఇంటికి బయలుదేరింది.

ఎలా తెలుస్తుందో.. ఎవరి ద్వారా తెలుస్తుందోగానీ... మళ్ళీ ప్రత్యక్షమయింది ఆ వల్గర్ గ్యాంగ్.

వారిని చూడగానే తగ్గుతున్న కోపం కాస్త, అగ్నిపర్వతం బద్దలైనంత పనయింది.

"ఏంటీ..? వీళ్ళకి ఇంకా వేరే పనులేమీ వుండవా"..? పొద్దస్తమానం ఆడవాళ్ళను వెంబడించడం, అవమాన పర్చడం, ఏడిపించడమేనా వీరిపని ? అరే! వీళ్ళకు అమ్మా, నాన్నలు లేరా?

ఈ సమాజంలో చట్టం, న్యాయం అసలు వున్నట్లేనా...? ఇలాంటి రకరకాల ఆలోచనలు తన మదిలో గింగిరాలు తిరిగాయి.

మరి తన కోపం చల్లారేదెలా...?

త్వరగా ఇంటికి పోవాలి... కానీ...

తన సుకుమార కుమారుడు మెల్లిగా అడుగులో అడుగును వేస్తూ... నడుస్తుండటం చూసేసరికి, తన కోపాన్ని చల్లార్చుకోవడానికి సాధనం దొరికనట్లయింది.

"ఛీ వెధవా...!"

"నా ప్రాణానికి దాపురించావు నడు... త్వరగా.... " అంటూ... ఎప్పుడూ తన నోటి నుండి రాని కఠిన పదాలను వాడుతూ... చెంపలు, వీపు మారు మోగేలా... వాయించుకుంటూ... వేగంగా ఇంటివైపుకి లాక్కెళ్ళింది.

మరోవైపు ఆ బ్లడీ రాస్కెల్స్... కామెంట్స్ చేయడం ఆపకపోగా.... చివరికి గాయత్రి జడను సైతం లాగడానికి వెనకాడలేదు. ఇంతలో... ఇల్లు రావడం, ఇద్దరూ ఇంటిలోకి వెళ్ళిపోవడం జరిగింది.

ఇంటిలోపలికి వెళ్ళగానే...

"హమ్మయ్య ఇవాల్టికి గండం గడిచిందనుకుని"...గుక్క పెట్టి ఏడుస్తున్న బబ్లూని ఏ మాత్రం పట్టించుకోకుండా మంచం మీద వాలిపోయింది.

ఎన్నడూ... దెబ్బలు, చీవాట్లు తెలియని ఆ పసి మనసు ఎంతగానో రోదించింది. తనకే అర్థంకాని రీతిలో రకరకాల ఆలోచనలతో... వెక్కి వెక్కి గుక్కపెట్టి ఏడ్వసాగాడు.

ఆ పసి హృదయం ఏడ్వడం మొదలు పెట్టి... గంటకు పైగానే అయ్యింది. ఇంకా ఆపలేదు. అకస్మాత్తుగా లేచి నిలబడ్డ ఆ తల్లి మనసు కలుక్కుమంది. తానొక బిడ్డకు తల్లినన్న విషయం గుర్తుకొచ్చింది.

వెంటనే... అటువైపుకి పరుగు పరుగున వెళ్ళింది.

"నానా... బబ్లూ..

ఏంటే... నానా

"వామ్మో" గుడ్‌బాయ్స్ ఇలా ఏడుస్తారా? చెప్పు

"సారీ.... సారీ... నానా"

ఇంకెప్పుడూ అలా చేయను... సరేనా..

రా... నానా....

నీకిష్టమైన బిక్కీస్ తిందువురా... అంటూ బబ్లూకి నచ్చజెప్పి... తన హృదయానికి హత్తుకుని... ఏడుపు ఆపు చేయించింది.

ఆఫీసులో జరిగిన అవమాన భారాన్ని తగ్గించుకొనేందుకు ఎన్నడూ లేని తాగుడు అలవాటు చేసుకుని మూడు గంటలు ఆలస్యంగా ఇంటికి వచ్చి తలుపు తట్టాడు శ్రీనివాస్.

తలుపు తట్టిన శబ్దం వినగానే... వెంటనే ఆనందంతో లేచి... "అమ్మా.. నాన్న".... అన్నాడు బబ్లూ.

అమ్మ చూడలేదు.

మళ్ళీ "అమ్మా... నాన్న...." అంటూ పరుగెత్తుకుంటూ వెళ్ళి తలుపు చాటున దాక్కున్నాడు. వెంటనే వెళ్ళి తలుపు తీసింది గాయత్రి.

తాను తాగొచ్చానన్న విషయం తెలియకుండా జాగ్రత్తగా లోపలికి వెళ్ళాడు శ్రీనివాస్.

గడియారం వైపు చూసింది.

"ఏంటీ, ఈయన! ఇంత లేటుగా వచ్చారు.. ఎన్నడూ లేదే..!? అని అనుకుంటుండగానే... వెళ్ళి కుర్చీలో కూలబడి మంచినీళ్ళు అడిగాడు శ్రీనివాస్. వెంటనే వెళ్ళి నీళ్ళు తీసుకుని వచ్చి ఇచ్చింది.

రోజూ మాదిరిగానే మెల్లిగా... తన తండ్రిని భయపెడదామని, కుర్చీ వైపుకి వెళ్ళి 'భ్యే...' అని తండ్రి మీద పడ్డాడు.

ఆ సమయంలోనే నీళ్ళు తాగుతున్న తన తండ్రి నిజంగానే అదురుకున్నాడు. తన చేతిలో వున్న నీళ్ళ గాజుగ్లాసు కాస్త కిందపడి పగిలిపోయింది.

"యూ రాస్కెల్... ఇంత పని చేస్తావా...?" అంటూ గట్టిగా అరిచాడు శ్రీనివాస్...

వెంటనే తన పాంటుకున్న బెల్టును తీసి తానొక మనిషినన్న విషయాన్ని మరచి గొడ్డును బాదినట్లుగా తీవ్రంగా కొట్టాడు.

తాగుడు మైకం, మూర్ఖత్వం, అడ్డొచ్చిన తన భార్యను సైతం వదలలేదు.

తెలిసీ తెలియని వయసులో తల్లిదండ్రుల నుండి ప్రేమానురాగాలు, ముద్దులు స్వీకరించాల్సిందిపోయి... వారి నుండి వయసుకు మించి పది రెట్లు తన్నులు, చీవాట్లు తినవలసి వచ్చింది... ఆ పసివాడికి.

ఎంతో రాక్షసత్వంతో కొట్టిన దెబ్బలు తట్టుకోలేక ఆ పసి శరీరం స్పృహ తప్పింది.

ఆ దృశ్యాన్ని చూసి తనలోని ఆవేశాన్ని ఆపుకోలేక...

"నువ్వు మనిషివా?.... పశువువా...?

"చిన్న పిల్లవాడని కూడా చూడకుండా... అలా కొడ్తావా..? అని తన బలమంతా ప్రయోగించి...భర్తను పక్కకు నెట్టేసింది.

ఆ తోపుడికి వెళ్ళి గోడకు గుద్దుకుని తాగిన మైకమంతా దిగిపోయింది.

ఎదురుగా తన ఒక్కగానొక్క కొడుకు, గారాల పట్టి స్పృహ తప్పి పడిపోవడం... పక్కనే భార్య గాయత్రి ఏడుస్తూ వుండడం చూసి తానెంత తప్పు చేశాడో అర్థం చేసుకోగలిగాడు.

వెంటనే ఏడుస్తూ...

"నాన్నా... బబ్లూ... లే నాన్నా"

"నీ నాన్ననొచ్చానమ్మా... లేమ్మా... లేమ్మా... నన్ను భయపెట్టమ్మా..."

చాలా సేపు కన్నబిడ్డని లేపడానికి ప్రయత్నించాడు.

ఆ తర్వాత స్కిన్ క్రీం తీసుకుని వచ్చి శరీరం మీద పడ్డ వాతలకు పూశాడు శ్రీనివాస్.

రాత్రంతా కొడుకుకి సేవ చేస్తూ... ఇద్దరూ జాగారం చేశారు.

"ఛీ.." మనమిద్దరం ఎంతమూర్ఖంగా ప్రవర్తించాం. మనకున్న సమస్యల భారాన్ని, వేరెవరిమీదనో వున్న కోపాన్ని ఈ పసి వాడిపై చూపించడం మానవ లక్షణం కాదు" అంటూ.. తమ తప్పుల్ని తాము తెలుసుకుంటున్న సమయంలో...

"నాన్నా.... నన్ను కొట్టొద్దు నాన్నా".

తెలిసీ తెలియని పదాలతో తడబడుతూ... భయపడుతూ... కలవరించడం చూసేసరికి... ఇద్దరిగుండె చలించి పోయింది.

"తీయని మాటలతో... ముద్దుల మాటలతో.... నచ్చచెప్పాల్సిన మనం... వాడి మనసును అర్థం చేసుకోకుండా... చాలాతప్పు చేశాం" అని ఇద్దరూ చాలా పశ్చాత్తాప పడ్డారు.

కొంతసేపటికి మెల్లిమెల్లిగా కళ్ళు తెరిచాడు బబ్లూ. తెరిచీ తెరవగానే ఎదురుగా తన తండ్రిని చూసి... భయపడి గజగజ... వణికిపోయి... "అమ్మా..!" అంటూ గాయత్రిని గట్టిగా వాటేసుకున్నాడు.

"నాన్నా బబ్లూ.. ఇటు రామ్మా... ఎందుకు నాన్నా నేనంటే భయం నీకు. నిన్నెప్పుడైనా కొట్టానా చెప్పు? తప్పయింది నాన్నా... సారీ... ఇకపై ఎప్పుడూ నిన్ను కొట్టను" అంటూ... దగ్గరికి తీసుకుని గట్టిగా కౌగిలించుకున్నాడు.

అప్పుడు తండ్రి గడ్డం పట్టుకొని... "నాన్నా ఇంకెప్పుడూ నన్ను కొట్టొద్దు" అని మళ్ళీ "ఆకలవుతుంది నాన్నా" అంటూ ఎంతో దయనీయంగా అడిగాడు బబ్లూ.

"అలాగామ్మా... క్షణాల్లో తీసుకొస్తాను" అని వెంటనే అక్కడి నుండి వెళ్ళి బబ్లూకి ఇష్టమైన పప్పుచారు, ఆమ్లేట్ కలిపి గోరుముద్దలు తినిపించాడు శ్రీనివాస్.

తల్లిదండ్రుల ప్రేమను చూసి ఇద్దరినీ... దగ్గరికి తీసుకున్నాడు బబ్లూ. అప్పుడు ఆ ఇద్దరూ చేరొక బుగ్గమీద ముద్దుల వర్షం కురిపించారు.

అప్పటి నుండి... ఓర్పు, సహనం, సర్దుకుపోవడం, అర్థం చేసుకోవడం, పిల్లల మనసును బట్టి నడుచుకోవడం లాంటి ముఖ్యమైన జీవిత సూత్రాలు వారి జీవితంలో ఒక భాగమైపోయాయి.

ఎవ్వటి సమస్యల్ని అప్పుడే పరిష్కరించుకుని, ఎక్కడి బాధల్ని అక్కడే మరచిపోయి అందరితో కలసిపోయిన వారే ధన్యులు.... వారి జీవితాలే జీవితాలు. ◆

ఉద్యమాల ఉదయం



ఉదయం ఉద్యమం
ప్రచురణ: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, ఆంధ్రప్రదేశ్ కమిటీ,
వెల: 10 రూపాయలు,
ప్రతులకు: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, ఆంధ్రప్రదేశ్ కమిటీ, 1-1-9/10, జవహార్ నగర్, హైదరాబాద్, ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు.

ఉదయమే ఉద్యమమా అన్నట్లుగా ఆరు దశాబ్దాలకు పైగా మహిళా అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పాటుపడిన ఉదయం మామ్మ ధన్యజీవి. ఎక్కడ ఏ మహిళకు అన్యాయం జరిగినా నేను నీకు అండగా ఉన్నానంటూ ప్రత్యక్షమయ్యేది ఉదయం అమ్మ. బాధితులకు అమ్మగా, అక్కగా, మామ్మగా స్వాంతన వచనాలతో ధైర్యం చెప్పారు. ఆమె రాష్ట్రంలోనే మొట్టమొదటి మహిళా మెడికల్ రిప్రజంటేటివ్, మొదటి సారిగా సైకిల్ తొక్కుతూ ధైర్యంగా వీధుల్లోకి వెళ్లిన వీర వనిత. మహిళలు బయటికి రావడానికే జంకే ఆరోజుల్లోనే బుర్రకథ దళంలో ప్రధాన కథకురాలిగా అనేక ప్రదర్శనలిచ్చారు. అప్పటికీ, ఇప్పటికీ మళ్ళీ ఉదయంగారి వంటి వీర, ధీర వనిత ఇక ఉండరంటే అతిశయోక్తి కాదు. ఇతరుల బాధలను తన బాధలుగా భావించుకొని కంటనీరు పెట్టుకునే ఉదాత్తత ఆమెకు మాత్రమే సాధ్యం.

ఆమె తన యావజ్జీవితాన్నీ మహిళోద్ధరణకు, ఉద్యమాలు నిర్వహించడానికీ, మహిళలందరినీ పోరాటోన్ముఖులను చేయడానికి చివరికంటా కృషి చేశారు. ఆమె ఆంధ్ర మహిళా ఉద్యమాన్ని 1942లో ప్రారంభించడమే గాక దాని పురోభివృద్ధిలో కీలకమైన పాత్రను పోషించారు. మహిళా ఉద్యమ అభివృద్ధికోసం, ఆర్థికంగా, నైతికంగా అండగా నిలబడిన ధైర్యశాలి ఆమె. ఉద్యమ పురోగమనం కోసం ఆమె అవలంబించిన వినూత్న ప్రక్రియలు, పద్ధతులూ నేటి మహిళా ఉద్యమ నాయకులకు, కార్యకర్తలకు మార్గదర్శకాలు.

అటువంటి మహిళా నాయకురాలిని స్మరిస్తూ ఐద్వా, ఆంధ్రప్రదేశ్ కమిటీ అందించిన ఈ పుస్తకం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. నూతన కార్యకర్తలను, మహిళా ఉద్యమ కార్య కర్తలనేగాక ఉద్యమ శ్రేయోభిలాషులందరినీ ఈ గ్రంథం ఉత్తేజ పరుస్తుందనడంలో సందేహం లేదు.

- సింహాద్రి సరోజిని

పొట్టి మాటలతో పొడవైన కవిత్వం

కాలం ఒక కమనీయభావం. కాలం కన్నీటి గాయం. కాలం ఆవేదనల, ఆకాంక్షల, శుభాకామనల, శిరోవేదనల ప్రవాహం. కొందరికి ఆనందాల స్వరం, సుఖ సంతోషాల సరోవరం. మరెందరికో భారం ... క్షణక్షణం ఘోరం.

శుభాకాంక్షలు
రచన: సింగపల్లి అశోక్‌కుమార్;
వెల : రూ. 15;
ప్రతులకు : సింగపల్లి అశోక్‌కుమార్, 305, ప్రగతి టవర్స్, 31-2-6ఎ వీరయ్య వీధి, మారుతీనగర్, విజయవాడ - 4.

వచ్చే ప్రతిరోజూ వసంతాలు తెస్తుందని, బతుకుతోటలో సంతోషాలు గుబాళిస్తాయని ఎప్పటికప్పుడు అనుకోవటం మామూలే. కానీ, కాలం అప్పుడప్పుడు తప్ప ఎప్పుడూ ఎవరి గాలానికో చిక్కుకుపోయి, ఏ గాలివాటానికో కొట్టుకుపోతుంది. నిట్టూర్పులూ నిరాశా నిస్పృహాలూ ఇటువైపు వీచి, ఆనంద హసనాలను ఎటువైపో మోసుకుపోతుంది. సూక్ష్మంగా చూస్తే ఇదీ కాలదర్శనం. అయితే స్థూలదృష్టితో గమనించినప్పుడు కాలం నడిచేది ఎప్పుడూ ముందుకే.

ఈ కాలమాయను గమనించిన కవి అశోక్‌కుమార్. ఈ మాయకు తల్లడిల్లి, ఆవేదనతో పలవరించిన కవిత్వం **'శుభాకాంక్షలు'**. ఇదొక దీర్ఘకవిత. చిన్న చిన్న పదాలతో, ఆడంబరాలు లేని అల్లికతో సాగింది. చదువుతూ ఉండగానే చటుక్కున ముగిసిపోయే పుస్తకం.

ఈ దీర్ఘ కవితలో కవిది ప్రత్యేకమైన శైలి. ఆటంకాలులేని పదాలతో, మూడు, నాలుగు పంక్తులతో చదివించేదిగా సాగింది. అంత్యప్రాసలు ఎక్కువగా ఉపయోగించారు. ప్రతి పదాన్నీ అర్థవంతంగా ప్రయోగించారు. పూట గడవని ఓ గుమాస్తా కేంద్రంగా ఈ కవిత నడుస్తుంది. కొత్త వత్సరి కన్య ఆగమనంతో ముగుస్తుంది.

సగటు జీవి బతుకు దైన్యం, స్వార్థపరుల చేతిలో కాలం బందీకావటం, కొత్తకాలం ఆగమనం, మంచి మార్పుకు ప్రబోధం... ఈ కవితలో ప్రతీకాత్మకంగా నడుస్తాయి. భాషలో వేగం, భావంలో చురుకుదనం కలగలిపి సాగుతాయి. అనేకచోట్ల కవితాభివ్యక్తి పాఠకులను ఆకట్టుకుంటుంది. 30 ఏళ్ళ విరామం తర్వాత ఈ కవి వెలువరించిన కవిత్వం ఇది. ప్రయోగంలో ఆరుద్ర 'సినీవాలి'ని గుర్తుకు తెస్తుంది.

- సత్యాజి



అబద్ధాల రాయుడు
సంకలనం, పునఃకథనం : ప్రతిభ; వెల : రు. 35/-;
ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు.



పాఠశాలలకు పర్యావరణ విజ్ఞానం
రచన : ఆళ్ళ అప్పారావు; వెల : రు. 30/-;
ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు.

పోతుకూచి కథలు
రచన : డా॥ పోతుకూచి సాంబశివరావు;
వెల : రు. 30/-; **ప్రతులకు :** విశ్వసాహితి 1-3-1/8, కవాడిగూడ, సికింద్రాబాద్ - 18

* అమ్మిన శ్రీనివాసరాజు

కాసిన్ని అభినందనలు, మరి కాసిన్ని బహుమతులే బోలెడంత ప్రోత్సాహాన్ని, ఉత్సాహాన్ని అందించి ఉత్తమమైన కళాఖండాల సృష్టికి కారణమవుతాయనే సత్యాన్ని చాటుతుంది నవీన్ కళాజీవన చిత్రం. ఖమ్మం జిల్లాకు చెందిన డి.నవీన్ కుమార్ స్థానిక కళాప్రియులు, శ్రేయోభిలాషులు ఇస్తున్న ప్రోత్సాహంతో చక్కని చిత్రకారునిగా ఎదుగుతున్నారు. చిత్రకళారంభ దశలో ప్రకృతి అందాలను తనదైన శైలిలో చిత్రించిన నవీన్ ప్రస్తుతం సామాజిక అంశాలను, మానవ సున్నిత భావాలకు అద్దంపట్టే తైలవర్ణ చిత్రాలను గీస్తూ సీనియర్ కళాకారుల అభినందనలు అందుకుంటున్నారు. నేను సైతం కళాకారునిగా ఎదుగుతూ చిత్రకళ ద్వారా సామాజిక రుగ్మతలను తరిమే ప్రయత్నం చేస్తానని ఆత్మవిశ్వాసంతో చెబుతున్న వర్ధమాన చిత్రకారుడు నవీన్ గురించి ఈవారం తెలుసుకుందాం.



భావరూప చిత్రకారుడు నవీన్

1978 అక్టోబర్ 10న ఖమ్మంలో జన్మించిన నవీన్ ఆరవ తరగతి చదువుకొనే రోజుల్లోనే పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీల్లో ద్వితీయ బహుమతిని సాధించారు. ఆనాటి స్ఫూర్తిని ఆసరా చేసుకొని చిత్రకళలో చక్కని కళాకారుడిగా గుర్తింపు తెచ్చుకోవడంతోపాటు చదువులోనూ సమాన ప్రతిభను చూపించారు. తొలినాళ్లలో అలవాటుగా ఆరంభమైన చిత్రకళలో మరిన్ని మెళకువలు నేర్చుకోవడం కోసం హైదరాబాద్ జె.ఎన్.టి.యు కళాశాలలో డిగ్రీ కోర్సును పూర్తి చేసి చిత్రకళపై శాస్త్రీయ అవగాహన, నైపుణ్యతను సాధించారు. తనకంటూ ప్రత్యేకమైన శైలి, గుర్తింపు ఉండాలనే లక్ష్యంతో చిత్రకళను కొనసాగిస్తున్న నవీన్ ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 'మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్' (ఎమ్.ఎఫ్.ఏ) కోర్సును అధ్యయనం చేస్తున్నారు.



ఇక ఆయన చిత్రించిన చిత్రాల వివరాల్లోకి వెళితే.. విన్సెంట్‌వాంగో గీసిన లాండ్‌స్కేప్ చిత్రాన్ని చూసి ప్రేరణపొంది వందలాది ప్రకృతి వర్ణచిత్రాలను(లాండ్‌స్కేప్) చిత్రించారు. తనకు కనిపించిన అందమైన ప్రకృతి చిత్రాన్ని తన కెమెరాలో బంధించి తర్వాత తన కాన్వాస్‌పై సజీవంగా రంగుల్లోకి మలచుకోవడాన్ని నవీన్ ఎక్కువగా ఇష్టపడతాడు. ఈ ప్రక్రియలో గీసిన చిత్రాల్లో ఖమ్మం పరిసర ప్రాంతాలే ఎక్కువగా 'లాండ్‌స్కేప్' బొమ్మలుగా కనిపిస్తాయి. వాటిలో మునేరు, లకారం చెరువు, ఖమ్మంజిల్లా మొదలగునవి నిలుస్తాయి. అలాగే పికాసో చిత్రాల స్ఫూర్తితో కొల్లాజ్ వర్క్(అతుకుల చిత్రణ) ప్రక్రియలో కూడా పట్టుసాధించి తెలంగాణా స్త్రీ జీవన విధానంపై అనేక చిత్రాలకు ప్రాణం పోశారు. అంతేకాకుండా 'ఈ నల్లని రాలలో ఏ కన్నులు దాగెనో' అన్నట్టుగా రాళ్లపైకూడా బొమ్మలు గీయడంలో నవీన్ సిద్ధహస్తుడు.

అందమైన భావాలను అద్భుతకళా ఖండాలుగా మలుస్తున్న నవీన్ తనదైన ముద్రను ఏర్పరచుకొని సీనియర్ కళాకారులను సైతం ఆకర్షిస్తున్నారు. ఇప్పటికే ఖమ్మంజిల్లాలోని ముఖ్యపట్టణాలతోపాటుగా హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విశ్వవిద్యాలయంలో కూడా తన కళాప్రదర్శన జరిపి ప్రముఖుల ప్రశంసలు పొందారు. ఎక్కడో మెట్రో నగరాల్లోనే కాకుండా ఖమ్మంజిల్లాలాంటి మారుమూల ప్రాంతాల్లో కూడా చిత్రకళకు ఆదరణ, గుర్తింపు తీసుకురావాలనే సంకల్పంతోవున్న నవీన్ ప్రయత్నం ఫలించాలని కోరుకుందాం. ◆

* పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ వర్మ

అర్ధరాత్రి...

హైదరాబాద్ నగరం గాఢనిద్రలో మునిగిన సమయంలో గోగినేని అరుణ నిద్రలేచింది. అరవై ఏళ్ళ వయసు సహకరించలేదు. అతి కష్టం మీద కూర్చున్నారు.

చిన్నగా దగ్గాలని ఆమె అనుకున్నారు.

కాని తెరలు తెరలుగా దగ్గు వచ్చింది.

పక్కనున్న ఆమె భర్త గురుబాబు నిద్రలేచారు.

మానవతామూర్తి

"ఏం అరుణా! ఎలా ఉంది?" దగ్గరగా వచ్చి అనునయంగా అడిగారు. తర్వాత లేచి లైటు వేశారు.

అరుణ నవ్వలేక నవ్వారు.

"నీకేం కాదు... డాక్టర్ కూడా చెప్పారు. మంచి ట్రీట్‌మెంటు తీసుకుంటే జబ్బు తగ్గిపోతుంది."

"ఏమండీ! నాకో మాట చెప్పండి...?" మెల్లగా అడిగింది ఆమె.

ఏమిటి అన్నట్లు గురుబాబు చూశారు.

"మనిషి అన్న తర్వాత పుట్టుక ఎంత సహజమో చావు కూడా అంతే సహజం కదా? చనిపోయిన వాళ్ళు ఏమవుతారు?"

గురుబాబు కళ్ళు చెమ్మగిల్లాయి – "ఏమైంది అరుణా! అర్ధరాత్రి నిద్రలేచి ఇటువంటి మాటలు చెబుతున్నావు... నీ ఒంట్లో ఎలా ఉంది–"

ఆమె ఏమీ మాట్లాడలేదు.

తర్వాత నెమ్మదిగా అంది– "పరోపకారం మనిషికి మంచి చేస్తుంది. మనిషి బతుకుతూ పదిమందిని బతికించవచ్చు. చనిపోయిన తర్వాత కూడా ఉపయోగపడవచ్చు".

"అంటే?"

"చావు తప్పదు అని తెలిసినప్పుడు ఆ చావుతో పదిమందిని బతికించాలి..."

గురుబాబు మనసులో ఆందోళన మొదలైంది. తన భార్య అరుణకు ఏమైందో అర్థం కాలేదు. అర్ధరాత్రి నిద్రలేచి ఎందుకిలా మాట్లాడుతుందో తెలియడం లేదు... దగ్గరకు తీసుకుని "డాక్టరు గారికి ఫోను చేసేదా?"

"వద్దు... నాకు ఏమీ కాలేదు.. కానీ ఏమైనా అయితే నేనూ, నా శరీరం ఇతరులకు ఉపయోగపడాలి... మరణానంతరం నేను జీవించాలి.... మీరు నాకు మాట ఇవ్వాలి..." ఆమె అభ్యర్థించింది.

గురుబాబు మనసు చలించిపోయింది.

'ఎప్పుడో ఏదో అవుతుందని ఇప్పటి నుంచే మనసులో నిర్ణయించడం సరికాదు... అయినా లండన్‌లో ఉన్న బాబుకు కూడా ఓ మాట చెప్పాలి."

"మీరు ఎలా చెబుతారో నాకు తెలియదు. నా చివరి కోర్కె మాత్రం తీర్చాలి... మీరు మాట ఇవ్వాలి..."

భార్య అభ్యర్థన ఆయన కాదనలేకపోయారు.

* * *

పదేళ్ల తర్వాత 2001 అక్టోబర్‌లో ఆ పరిస్థితి ఏర్పడింది. ఆమె ఆఖరి కోర్కెను అమలు చేయవలసిన విషాదకర పరిస్థితి తలెత్తింది.

గోగినేని అరుణ తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్ సాయికృష్ణా ఆసుపత్రిలో చేరారు. వైద్యులు రకరకాల పరీక్షలు నిర్వహించారు. బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు నిర్ధారించారు. కోమాలోకి వెళ్ళిపోయిన అరుణ మరి బతకదని తేల్చి చెప్పారు. ఆపరేషన్ చేసినా ఫలితం ఉండదని కృత్రిమ శ్వాసను



కుటుంబ సభ్యులతో గోగినేని అరుణ

అందిస్తూ తాత్కాలికంగా ప్రాణాన్ని నిలబెట్టారు.

గోగినేని గురుబాబు మనసు ఆందోళనతో నిండి పోయింది. కాళ్ళూ చేతులూ ఆడటం లేదు. నలభై సంవత్సరాల పాటు సహజీవనం చేసిన అర్ధాంగి మృత్యులోయలోకి జారిపోతుండటం జీర్ణించుకోలేకపోతోంది. ఆమె ప్రాణం అనంత వాయువుల్లోకి ఎగిరిపోయే అశుభ గడియలు దగ్గర పడ్డాయి.

లండన్‌లో ఇంటర్నేషనల్ హ్యూమనిస్ట్ అండ్ ఎథికల్ యూనియన్ కార్యాలయానికి ఫోన్ చేశారు. అక్కడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పని చేస్తున్న కొడుకు గోగినేని రామనాథబాబుతో మాట్లాడారు.

మృత్యుముఖంలో ఉన్న తల్లి దగ్గరకు రెక్కలు కట్టుకుని ఎగిరి వచ్చాడు. ఆసుపత్రిలో విగతజీవిలా ఉన్న తల్లిని చూసి చలించిపోయాడు.

ఆ తర్వాత కొడుకును దగ్గరగా తీసుకుని అరుణ చివరి కోరికను కొడుక్కు చెప్పారు గురుబాబు.

ముందు నమ్మలేకపోయాడు రామనాథబాబు.

మనసును సమాధానపరచుకొని తల్లి చివరి కోర్కె తీర్చడానికి కార్యరంగంలో దూకాడు.

* * *

ముందుగా ప్రభుత్వాసుపత్రిని సంప్రదించారు.

అధికారులెవరూ స్పందించలేదు. చిట్టచివరికి మృతదేహాన్ని ఆసుపత్రికి తీసుకురమ్మని కోరారు. తర్వాత నిమ్స్ ఆసుపత్రి వారితో మాట్లాడారు. అరుణది బ్రెయిన్ క్యాన్సర్ కావడంతో ఆమె శరీర భాగాలు ట్రాన్సుప్లాంటు చేయడం కుదరదని తేల్చి చెప్పారు.

రామనాథ బాబు పరిస్థితి దయనీయంగా ఉంది. తల్లి చావు గడియో, గంటలో అన్నట్లు ఉంది. పుట్టెడు దుఃఖం కమ్ముకుంటున్నా తల్లి చివరి కోర్కె తీర్చాలన్న తపన వదలలేదు. నగరంలో వివిధ ఆసుపత్రులను సంప్రదించడం మానలేదు. కామినేని ఆసుపత్రి నుంచి స్పందన లభించింది.

చావుబతుకుల్లో ఉన్న అరుణను కృత్రిమ శ్వాసతో ఆసుపత్రికి తరలించారు. కిడ్నీలు చెడిపోయి చనిపోవడానికి సిద్ధంగా నంద్యాల, హైదరాబాద్ పాతబస్తీలకు చెందిన ఇద్దరు రోగులు అక్కడే ఉన్నారు. డాక్టర్లు ఆమె కిడ్నీలను ట్రాన్సుప్లాంటు చేసి వారిద్దరికీ ప్రాణదానం చేశారు.

ఆమె కళ్ళను ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. ఇద్దరు అంధులకు కార్నియా గ్రాఫ్టింగ్ చేసి డాక్టర్లు చూపు తెప్పించారు.

ఆమె మృతదేహాన్ని వైద్య విద్యార్థుల పరీక్షల కోసం ఒక టీచింగ్ ఆసుపత్రికి దానం చేశారు.

అన్ని పత్రాల మీద సంతకాలు చేసి గోగినేని గురుబాబు, అతని కొడుకు రామనాథబాబు సంతృప్తిగా నిట్టూర్చారు.

* * *

గోగినేని అరుణ ఉదాత్త ఆశయం ఎందరికో స్ఫూర్తిదాయకం. భౌతికంగా ఆమె ఈ లోకం నుంచి నిష్క్రమించవచ్చు. కాని ఒక మానవతామూర్తిగా ఆమె బతికే ఉంది. చనిపోయినా అరుణ పునర్జన్మ పొందింది.

అవయవదానం పట్ల చాలా మందికి అవగాహన లేదు. అంత్యక్రియలు చేయకపోతే ఆత్మలకు ముక్తిలేదన్న మూఢనమ్మకం వల్ల చాలా మంది ముందుకు రావడం లేదు. ఈ విషయంలో తన తల్లి ఆఖరి కోరిక ఎంతో సమంజసమైనదనే రామనాథబాబు నమ్ముతారు.

ఆ రోజు

అక్టోబర్ 8.

గోగినేని అరుణ చనిపోయిన రోజు... ఆమెను గుర్తు చేసుకోవడానికి ఆబ్దికం నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

తద్దినానికి బ్రాహ్మణులు మంత్రాలు చదువుతున్నారు.

గోగినేని గురుబాబు యాంత్రికంగా పూజాదికాలను నిర్వహిస్తున్నారు.

లోపల గదిలో

గోగినేని అరుణ నిలువెత్తు చిత్రం.

“అమ్మా! నువ్వు భౌతికంగా మా నుంచి దూరమయ్యావు. మానసికంగా మా వద్దే వున్నావు. నీ మృతి ఎంతోమందికి ప్రాణం పోసింది. నీ పేరిట ట్రస్టు ఏర్పాటు చేస్తాను. నీ ఆఖరి కోరిక నాకెంతో మానసిక స్థైర్యాన్ని ఇచ్చింది.... నన్ను ఆశీర్వదించు..” మనసులోనే కొడుకు రామనాథబాబు ప్రార్థించాడు.

ఫొటోలో అరుణ కళ్ళు కొడుకును ఆశీర్వదిస్తున్నట్లే చూస్తున్నాయి.

◆

Best Compliments......
ప్రజాశక్తి దిన పత్రిక
అభివృద్ధి చెందాలని
ఆకాంక్షిస్తూ...
ఇట్లు
సురేంద్రకుమార్
నెల్లూరు.

పాఠక స్పందన

ఆదివారం అనుబంధం బాగుంటుంది

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం వారం వారం ఆసక్తికరమైన కొత్త కొత్త విషయాలను తెలియజేస్తోంది. హ్యాపీబర్త్‌డే నుండి మొదలు పెడితే పలుకుబడి, పాఠక స్పందన వరకు ప్రతిపేజీ, ప్రతీ శీర్షిక బాగా ఇంట్రెస్టింగ్‌గా వుంటోంది. ప్రతివారం టూరిస్ట్ గైడ్ ఎంతో ఇంట్రెస్టింగ్‌గా వుంటోంది. చదువుతున్నంత సేపు చూస్తున్నట్లుగా మాకు అనిపిస్తోంది. రాసిన విధానం కూడా మమ్మల్ని అలరిస్తున్నది. చదివిన తరువాత మాకు కూడా ఆయా ప్రదేశాలకు వెళ్ళాలనిపిస్తుంది. పాఠక స్పందన పెంచాలని మా కోరిక. జూన్ 29న ప్రచురించిన 'సరస్వతీ పుత్రుడు' శీర్షిక అన్నీ వుండి చదువుకోలేని వాడు నిజమైన అవిటివాడు. శంకర్ దీనగాథ చదువుతుంటే మా హృదయం కలత చెందింది. శంకర్‌లాంటి వాళ్ళను ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు ఆదుకోవాలని నా కోరిక. అలాగే జులై 6న ప్రచురించిన ఆరోగ్యం, కథ, పలుకుబడి శీర్షికలు బాగున్నాయి. జులై 13న ప్రచురించిన ఆరోగ్యం, బాలవికాసం, ఇంకా బాలనేస్తాలు, ఇంతి సంగతులు, టూరిస్ట్‌గైడ్ చాలా బాగున్నాయి.

– వెనిగళ్ళ యశోద రాజ్, మంగళగిరి, గుంటూరు

కరుణ జల్లులు

జూన్ 13 ఆదివారం అనుబంధంలో ''ఏం చేయనున్నాడో వానదేవుడు'' సంపాదకీయం చదివుంటాడు కాబోలు వరుణ దేవుడు. కరుణ జల్లులు కురిపిస్తూ, రైతన్నల్ని ఊరడించ చూస్తున్నాడు. 'కోతి వరాలిచ్చి' అనే కవిత నేటి సామాజిక స్థితిగతులపై రాజకీయ హైటెక్కుల్ని స్ఫురింప చేస్తూ రాసిన రచయిత్రికి అభినందనలు.

– డి.వెంకటరెడ్డి, అనకాపల్లి

'ఘంటసాల పాటలే పాడతా' బాగుంది

జూన్ 13 ఆదివారం అనుబంధంలో కళాసాహితి శీర్షికన ప్రచురించిన 'ఘంటసాల పాటలే పాడతా' ఇంటర్వ్యూ చాలా బాగుంది. శరశ్చంద్రగారు బాల్య, లక్ష్యాలను గురించి చక్కగా వివరించారు. అన్ని వీక్లీల్లాగా కాకుండా జులై 13 ప్రజాశక్తి అనుబంధం అన్ని రకాల శీర్షికలతో అద్భుతంగా ప్రచురించారు. ఇలాంటి శీర్షికలు ఎన్నో ప్రజాశక్తిలో రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

– కుమారి, శ్రీనివాసపురం.

పరిష్కార మార్గం చూపాలి

జూన్ 6 ఆదివారం అనుబంధంలో శరత్ చంద్రగారి 'ప్రవాహం' చదివాను. నేటి యువతరం తాత్కాలికంగా కొన్ని భ్రమలకు గురై కాని, లేక గత్యంతరం లేక గాని తాము నిర్వహిస్తున్న కార్యకలాపాల్లో, వత్తిళ్ళు జరిగే పొరపాట్లను తప్పు అని తెలిసి కూడా నహిస్తూ మానసిక వేదనకు గురవుతున్నారు. ఈ వేదన నుండి బయటపడే మార్గం కూడా రచయిత తమ కథల ద్వారా చూపిస్తారని ఆశిస్తాను..

– పి.పాండురంగారావు, ఎర్రగుంటపల్లి, ప.గో.జిల్లా

అద్భుతంగా 'ఆదుకోతల్లి'

జూన్ 13 ఆదివారం అనుబంధంలో ఇంతి సంగతులు శీర్షికన ప్రచురించిన 'ఆదుకోతల్లి' చాలా బాగుంది. చాలా బాధ్యతలలో స్త్రీ పాత్ర గురించి ప్రతివారం ఓ కొత్త విషయం ముందుకు తీసుకువస్తున్న రచయితకు కృతజ్ఞతలు. అలాగే కవర్ స్టోరీ చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంది. సానియా ఆంధ్రప్రదేశ్ ఒక మణిపూస. టెన్నిస్ గురించి మాకు తెలియని చాలా విషయాలు ఇచ్చారు. రియల్ స్టోరీ కూడా బాగుంది.

– చిన్నా, హైదరాబాద్

జీవితానికి దగ్గరగా జీవన శైలి

జూన్ 13 ఆదివారం అనుబంధంలో జీవన శైలి బాగుంది. జీవితానికి చాలా దగ్గరగా సంబంధం ఉంది. కాని హెడ్డింగ్ ఏమీ బాగాలేదు. హెడ్డింగ్ ఇంకా ఎట్రాక్టివ్‌గా వుంటే బాగుండేది. తల్లిదండ్రులు తమ కూతురికి కట్నం లేని సంబంధం రావాలని, తన కొడుక్కు మాత్రం ఎక్కువ కట్నం కావాలని కోరుకోవడం అన్యాయం. అలాగే కట్నం తీసుకోవటం లేదనే పేరుతో బాగా డబ్బున్న సంబంధాలను వెతకడం కూడా ఈ రోజుల్లో ఎక్కువగా వుంది. ఇలాంటి పరిస్థితి మారాలంటే ఉపాధి కల్పన జరగాలి. అలాగే కచేరి కూడా బాగుంది. మనలో మాట నేటి వాస్తవాలకు దగ్గరగా వుంది. అలాగే జూన్ 6వ తేదీ నాటి సంచికలో ప్రచురించిన 'కెరీర్... కెరీర్...' కవర్ స్టోరీ చాలా బాగుంది. చాలా మందిలో కెరీర్ అంటే తెలియని అయోమయ పరిస్థితిలో వున్నారు. ఈ వ్యాసం చదివాక కెరీర్ అంటే ఏమిటో తెలిసింది. కార్టూన్ కదంబం చాలా బాగుంటోంది. పిల్లల్ని హింసకు ఎలా దూరంగా వుంచాలో బాలవికాసం శీర్షిక ద్వారా చాలా చక్కగా వివరించారు.

– మాను, మచిలీపట్నం

అప్పుల ఊబి

జూన్ 13 సంచికలో కథ శీర్షికన ప్రచురించిన 'సిండికేట్' వాస్తవానికి దగ్గరగా వుంది. అప్పులిచ్చే వారంతా కలిసి ఇలా సిండికేట్‌గా ఏర్పడి ఒక సామాన్యుని జీవితాన్ని అప్పుల సుడిగుండంలో నెట్టిన తీరు ఆవేదన కలిగించింది. రియల్ స్టోరీ బాగుంది. అనిశెట్టి రజిత రాసిన 'కోతివరాలిచ్చే' కవిత చంద్రబాబు నాయుడు కోటివరాల గుట్టును రట్టు చేసింది. కవర్ స్టోరీలో అక్కడక్కడా తప్పులు దొర్లాయి. వాటిని కూడా నివారిస్తే ఆదివారం ప్రజాశక్తి పాఠకుల మన్ననలను మరింతగా చూరగొనే అవకాశం వుంది. పిల్లలకు ఆహారం విలువను తెలిపి, దానిని వృథా చేయకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో బాలవికాసంలో శీర్షికలో ప్రచురించిన వ్యాసం ద్వారా తెలుసుకున్నాం.

– చంద్రకళ, క్రోసూరు

విద్యార్థి, ఉద్యోగార్థుల సమాచార మార్గదర్శి

- పాఠశాల విద్యార్థులకు 'ప్రిపరేషన్' పాఠాలు
- విద్యార్థులకు కొత్త కోర్సుల అడ్మిషన్‌లు
- ఉద్యోగార్థులకు 'ఎంప్లాయ్‌మెంట్ ఆపార్చునిటీస్'
- 'కంప్యూటర్ ఛానెల్'లో ఐ.టి. న్యూస్
- విద్యావేత్త ఐఐటి రామయ్యగారి 'కౌన్సిలింగ్'
- 'వ్యక్తిత్వవికాసం'/మ్యాథ్స్ స్కిల్స్...... ఇలా

అందరికీ అవసరమైన సమాచారమందించే

ఏకైక విద్యా ఉద్యోగ వారపత్రిక

- అమూల్యమైన ఈసమాచారం అతి స్వల్పధరకే

దీపిక చందా వివరాలు :

సంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ. 150లు, పోస్టుద్వారా రూ. 160 లు

అర్ధసంవత్సర చందా: ఏజెంటు ద్వారా రూ. 80లు, పోస్టుద్వారా రూ. 85 లు

మీ అడ్రసు తెలుపుతూ చందాలను ఎం.ఓ/డి.డి. రూపంలో పంపించగలరు.

మా అడ్రసు : 1-1-298/4, స్ట్రీట్‌నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్-20, ఫోన్ : 7665420, 7663761, మేనేజర్ : 7673787, ఫ్యాక్స్ : 763921, **website : www.prajasakti.com, e-mail : prajasakti@hotmail.com**

చందాదారులుగా చేరండి సమాచారం మీముంగిట నిలుస్తుంది

మీ పిల్లల చదువు, క్రమ-శిక్షణ, ఆరోగ్యము మరియు ఉజ్వల భవిష్యత్తును గురించి విచారించకండి!

మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు
మేనేజింగ్ డైరెక్టర్

మాదల ప్రమీల రాణి
డైరెక్టర్

డా॥ మాదల సూర్యశేఖర్, M.B.B.S.
డైరెక్టర్-అకడమిక్

- 181 మంది విద్యార్థులు మాథ్స్‌లో 90-100 మార్కులు సాధించారు.
- 94 మంది విద్యార్థులు సైన్స్‌లో 90-100 మార్కులు సాధించారు.
- 500 లకు పైగా మార్కులు సాధించినవారు 112 మంది విద్యార్థులు.

S.S.C. 2003 లో 550 కి పైగా మార్కులు సాధించి రూ. 25,000/- చొప్పన నగదు బహుమతులు పొందిన మా విద్యార్థులు

Marks 558
E. Anusha Reddy
H.No. 0234821

Marks 557
Y. Satish
H.No. 234430

Marks 556
P. Vakula
H.No. 0235012

Marks 553
N.D.Y. Sampath
H.No. 234958

Marks 550
Y. Ahalya
H.No. 234833

7వ తరగతి కామన్ ఎగ్జామ్స్‌లో 550/600 లకు పైగా మార్కులు తెచ్చుకుని, ప్రస్తుతం 8 లేదా 9 లేదా 10వ తరగతులు చదవబోతూ, శ్రీ విశ్వశాంతిలో చేరగోరు విద్యార్థులకు పై మూడు తరగతులకు ప్రతి సంవత్సరం శ్రీ విశ్వశాంతి రూ. 30,000/- మెరిట్ స్కాలర్‌షిప్ ఇవ్వబడుతుంది.

సాధారణ విద్యార్థులతో కూడా అసాధారణ ఫలితాలు సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ

- ప్రశాంతమైన గ్రామీణ వాతావరణంలో గత 28 సంవత్సరముల నుండి అంకితభావంతో ఎక్కడా బ్రాంచీలు లేకుండా స్వీయ పర్యవేక్షణలో నిర్విరామంగా కృషిచేస్తున్న ఏకైక విద్యాసంస్థ.
- శాస్త్రీయసంగీతం, వాద్యసంగీతం, వీణ, కూచిపూడి, భరతనాట్యం, మోడరన్ & వెస్ట్రన్‌డ్యాన్స్, కుంగ్‌ఫూ, కరాటే మరియు యోగా మొదలగువాటిలో శిక్షణ.
- సొంత డెయిరీ ఫామ్ కలిగి, హాస్టల్ విద్యార్థులకు పుష్టికరమైన ఆహారం.
- విశాలమైన క్రీడా ప్రాంగణంతో క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తున్న విద్యాసంస్థ.
- పబ్లిక్ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు రు. 25,000/-ల నుండి రు. 1,50,000/-ల వరకు ప్రతి సంవత్సరం ప్రోత్సాహక నగదు బహుమతులు ఇస్తున్న విద్యాసంస్థ.
- 80 ఎకరాల విస్తీర్ణంలో అన్ని రకాల వసతులతో, సువిశాల భవనాలతో స్థాపించబడినది.
- 6,7,8,9,10వ తరగతుల బాలబాలికలకు వేరు వేరుగా ప్రతి క్లాసులో టాలెంట్ సెక్షన్‌లు కలవు.
- 8,9,10వ తరగతుల నుండి టాలెంటెడ్ సెక్షన్‌లకు ఐఐటి ఫౌండేషన్ కోర్సు కలదు.
- ఐ.సి.యస్.ఇ. & సి.బి.యస్.ఇ. సిలబస్ చదివిన విద్యార్థినీ, విద్యార్థులకు కూడా అడ్మిషన్లు కలవు.
- బాలబాలికలకు వేరువేరుగా హాస్టలు వసతి కలదు.

• L.K.G. నుండి 10వ తరగతి వరకు • స్టేట్ సిలబస్ • కో-ఎడ్యుకేషన్

Y. Ahalya
H.No. 234833

Maths & Science 199/200
State 2nd Place

K.S.M. Manikanth
H.No. 0234467

Maths & Science 198/200
State 3rd Place

శ్రీ విశ్వశాంతి గోల్డ్‌మెడల్ విజేతలు S.S.C. 2003 లో మాథ్స్ మరియు సైన్స్‌లలో (199/200, 198/200) మార్కులు సాధించి స్టేట్ సెకండ్, థర్డ్ గా నిలిచిన మా విద్యార్థులు.

S.S.C 2003 లో ఉత్తీర్ణత 99%

S.S.C. 2003 లో పరీక్షలకు	
హాజరైన విద్యార్థుల సంఖ్య	352
ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్య	347
ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుల సంఖ్య	325
ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణుల సంఖ్య	20
తృతీయశ్రేణిలో ఉత్తీర్ణుల సంఖ్య	2

ఇప్పటివరకు పరీక్షలకు హాజరైన	
మొత్తం విద్యార్థుల సంఖ్య	3,194
ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్య	3,102
ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైన సంఖ్య	2,573
ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణులైన సంఖ్య	441
తృతీయశ్రేణిలో ఉత్తీర్ణుల సంఖ్య	88

ఈ అద్భుత విజయాలు సాధించిన మా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపక వర్గానికి మా హృదయపూర్వక శుభాభినందనలు...

శ్రీ విశ్వశాంతి - ఉయ్యూరు

Estd : 1975

ఇంగ్లీషు మీడియం స్కూల్ (Recognised by Govt. of A.P.)

ఉయ్యూరు - 521 165. విజయవాడ దగ్గర, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్, ఫోన్స్: 08676-232962, 233292, 232964, 232818. సెల్: 98480 44059, 9440157895